మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 148 | 25 శనివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 సంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

### వానాకాలంలో సాగు చేసే సన్న

# వరిరకాలపై సమీక్ష

- అందుబాటులో డిమాండ్ ఉన్న విత్తనాలు
- ఎంఎస్‌పి భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు
- ప్రకటించిన పంటలన్నింటిని కేంద్రమే కొనాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి ప్రకటించి, పంటలను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. దీంతో రాష్ట్రంపై అధిక భారం పడుతుందని తెలిపారు. ఎంఎస్‌పి ప్రకటించిన ప్రతి పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. సచివాలయంలో వ్యవసాయశాఖ కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి మరియు కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి తుమ్మల, వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అందుబాటులో ఉంచాల్సిన వరి రకాల ఎంపిక, విత్తన లభ్యత, సాగు ప్రణాళికలపై



వ్యవసాయశాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం వివిధ రకాలను సిద్ధం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత సంవత్సరం 33 రకాల సన్న రకాలను అందుబాటులో ఉంచడం వలన రైతులు అమ్మకాల సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు, కొన్నింటికి బోనస్ కూడా రాకుండా ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.



### పారిశ్రామికవేత్తల

# ఆమోదంతోనే హిల్ట్ పాలసీ

- పరిశ్రమలను ఓఆర్ఆర్‌కు అవతల తరలించే ప్రతిపాదన
- నగరంలో కాలుష్యరహిత వాతావరణం కోసం కృషి
- చైనా తరహాలో ఇండస్ట్రియల్ బ్లాక్ల అభివృద్ధి
- భూమలు ధరలను పెంచడానికి నిర్ణయం
- కేబినేట్ సబ్‌కిటీ భేటలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. సవరించిన మార్కెట్ విలువలను అమలు చేయాలని నిర్ణయించింది. మే మొదటి వారం నుంచి రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెరగనున్నాయి. పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ హిల్ట్ పాలసీ అమలుకానున్నట్లు కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. ఓఆర్ఆర్ బయట ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఆదాయ సమీకరణపై అశ్రద్ధ వహిస్తే వేటు తప్పదని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ హెచ్చరించింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల వసతి కోసం డార్మెటరీలు తప్పనిసరి చేసింది. కాగా, రాష్ట్రంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరాకు 6 లక్షల రూపాయలుగా ఉన్న విలువ 12 లక్షల రూపాయల నుంచి 18 లక్షల రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది.

# తెలంగాణలో మరో కొత్త పార్టీ

### నేడు పార్టీపేరును ప్రకటించనున్న కవిత
### కార్యకర్తల సమక్షంలో జెండా, ఎజెండా వెల్లడి
### తెలంగాణ ప్రజా జాగృతి అంటూ ప్రచారం

**హైదరాబాద్,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణలో మరో కొత్త పార్టీ పురుడు పోసుకుంటుంది. శనివారం కవిత కొత్త పార్టీ ప్రకటించబోతున్నారు. పార్టీ పేరు ప్రకటన విడుదల కాబోతున్నది. శనివరాం ఉదయం 10 గంటలకు.. కవిత తన పార్టీ పేరును ప్రకటించ బోతు న్నారు. జెండా, ఎజెండా విడుదల చేయబో తున్నారు. తెలంగాణ రాజకీ యాల్లో కీలక మలుపు కాబోతున్నది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కామ్రేడ్ పార్టీలకు ధీటుగా పోరాటానికి సిద్ధం అవుతున్న కవిత పార్టీ ప్రకటన ఎలా ఉండబోతుంది అనేది ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీకి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మేడ్చల్ అద్వయ కన్వెన్షన్ సెంటర్ వేదికగా బహిరంగ సభలో కవిత తన పార్టీ పేరును ప్రకటించబోతున్నారు. ఈ సభకు సుమారు 30 వేల మంది జన సమీకరణ చేస్తున్నట్లు జాగృతి శ్రేణులు తెలిపారు .మేడ్చల్ సభలోనే కవిత పార్టీ పేరు జెండా, ఎజెండాను ప్రకటించనున్నారు. కవిత పార్టీ పేరు 'తెలంగాణ ప్రజా జాగృతి', 'తెలంగాణ ప్రజా వికాస సమితి' అంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. ఈమేరకు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు.

# శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం

### భద్రతా ప్రమాణాలపై ఎన్‌జిఆర్ఐ నివేదిక
### కాళేశ్వరంలోనూ భాగస్వామ్యం కావాలన్న ఉత్తమ్

**హైదరాబాద్,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం తవ్వకాలలో అనుకరించాల్సిన భద్రతా ఏర్పాట్లపై నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సమగ్రంగా రూపొందించిన నివేదికను శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎన్.జి.ఆర్.ఐ ప్రధాన శాస్త్ర వేత్త సత్యనారాయణ అందించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్.జి.ఆర్.ఐ సంస్థను అభినందించడంతో పాటు ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ పనుల పురోగతితో పాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో బాగమైన మెడిగడ్డ, అన్నారం,సుందిళ్ల బ్యారేజ్ ల పునరుద్ధరణకు గాను ఎన్.జి.ఆర్.ఐ ఆధ్వర్యంలో భూపరిశోధన( సాయిలు టెస్ట్) భాగస్వామ్యం కావాలన్నారు. శుక్రవారం రోజు డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఈ మేరకు సమిక్షా సమావేశం నిర్వహించారు.

# ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలు - ఎంపిలను బిజెపిలో చేర్చుకోవడంపై ఆప్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా ఆ పార్టీకి రాజీనామా చేసి, భాజపాలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ విషయంపై దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ స్పందించారు. భాజపా తన చర్యలతో మరోసారి పంజాబీలను గట్టి దెబ్బ కొట్టిందని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. కమలం పార్టీ ఆపరేషన్ లోటస్‌ను మళ్లీ మొదలుపెట్టిందని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. తమ ఏడుగురు ఎంపీలను ప్రలోభపెట్టడానికి భాజపా ఈడీ, సీబీఐలను వాడుకుందని ఆరోపించారు. ఈ రోజు ఏడుగురు ఆప్ ఎంపీలు భాజపాలో చేరారు. తమను మోసం చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. రాఘవ్ చడ్డాను పార్టీ ఎమ్మెల్యే, ఎంపీని చేసింది. పంజాబ్ ప్రజలు సందీప్ పాఠక్‌ను ప్రేమతో రాజ్యసభకు పంపారు. రాజేంద్ర గుప్తా, విక్రమ్ సాహ్నీ, అశోక్ మిట్టల్, స్వాతి మాలీవాల్.. వీరందరికీ పార్టీ, పంజాబ్ ప్రజలు దిగువస్థాయి నుంచి ఉన్నత స్థానాలకు చేరుకొనే అవకాశం కల్పించారు. వారి ఆశీస్సుల వల్లే హర్భజన్‌సింగ్‌కు కూడా పార్లమెంటులో అడుగుపెట్టే అవకాశం లభించింది. కానీ, ఈ ఏడుగురూ రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచారు' అని సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



### పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో

# విజయం బీజేపీదే

- మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం
- కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా

**కోల్‌కతా,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజీపీనే అంటూ ప్రకటించారు.

☞ మిగతా 12 లో

# బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

- భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
- టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

**కోల్‌కతా, ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**



పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానిం చారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో, అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు.

# మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

### వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం
### ఎన్‌డిఎ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్



**అమరావతి,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు.

# ఆర్టీసీ కార్మాకులకు రేవంత్ తీరని ద్రోహం

### రేవంత్ నిర్లక్ష్యమే శంకర్ గౌడ్‌ను బలితీసుకుంది
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్24నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసి డ్రైవర్ శంకర్ గౌడ్‌ది ఆత్మహత్య కాదు.. అది ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రెండున్నరేళ్లుగా సీఎం రేవంత్ ఆర్టీసి కార్మికులకు చేస్తున్న తీరని ద్రోహాన్ని తట్టుకోలేకే శంకర్ గౌడ్ బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణకు, తోటి కార్మికుల హక్కుల సాధనకు ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ మండిపడ్డారు. పు÷–టటెడు దుఖంలో ఉన్న శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితోపాటు, బీఆర్ఎస్ నేతలు, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల నేతలను నర్సంపేటలో అరెస్టుచేయడం చాలా దారుణమని అన్నారు.

# మరోసారి తమ సేవా మనసును చాటుకున్న: ఎన్ నర్సింగ్ గౌడ్


## సేవే ధర్మం మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం: డివిజన్ బిజెపి అధ్యక్షులు : ఎన్ నర్సింగ్ గౌడ్

**రామచంద్రపురం / నేషనలిస్ట్ వాయిస్ :**

రామచంద్రపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మరియు లిఅరుణ సేవా సమితి స్థాపకులు శ్రీ ఎన్ నర్సింగ్ గౌడ్లి మరోసారి తమ సేవా మనసును చాటుకున్నారు. ఏప్రిల్ 15 సాయంత్రం, అశోక్ నగర్‌కు చెందిన శ్రీమతి దుర్గ మరియు ఆమె తల్లి లింగంపల్లి నుండి ఇంటికి వస్తుండగా, పిస్తా హౌస్ సమీపంలో ఆటో దిగిన వెంటనే మరో ఆటో వేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. దుర్గ గారికి తీవ్ర గాయాలు కాగా, ఆమె తల్లికి ముఖం మరియు చేతులకు గాయాలు అయ్యాయి. స్థానికుల సహాయంతో వారు పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ వైద్యులు ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత ఒపీ సమయం ముగిసిందని మరుసటి రోజు రావాలని సూచించారు.

**అయితే దుర్గ ఎడమ కాలు తీవ్రంగా వాపు రావడం ప్రారంభమైంది.**

వీరు నీరు పేద కుటుంబం మరియు ఇంట్లో పురుషులు లేకపోవడంతో, వారు 4 రోజుల పాటు తీవ్ర నొప్పితో ఇంట్లోనే బాధపడుతూ ఉన్నారు.ఏప్రిల్ 19న కుటుంబ స్నేహితురాలు శ్రీమతి రత్న వారి ఇంటికి వెళ్లి పరిస్థితిని గమనించి, వెంటనే నర్సింగ్ గౌడ్ గారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన నర్సింగ్ గౌడ్ , వారి ఇంటికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి, తక్షణమే శ్రేష్ఠ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యవసర చికిత్సకు ఏర్పాట్లు చేశారు. వెంటనే వాహనం ఏర్పాటు చేసి ఆసుపత్రికి తరలించారు.అక్కడ డాక్టర్లు డా. అర్వింద్, డా. శ్రవణ్ పరీక్షించి ఎక్స్‌రేలు తీసిన తర్వాత, దుర్గ గారి ఎడమ కాలి మూడు వేళ్లు మరియు నడుము భాగం విరిగినట్లు గుర్తించి, అత్యవసర శస్త్రచికిత్స అవసరమని తెలిపారు.ఈ సందర్భంలో నర్సింగ్ గౌడ్ "వారికి అవసరమైన అన్ని చికిత్సలు చేయండి, మొత్తం ఖర్చు నేనే భరిస్తాను" అని ముందుకు వచ్చారు.ఏప్రిల్ 20 ఉదయం 7:30 గంటలకు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. మొత్తం ఆసుపత్రి ఖర్చు రూ. 1,08,962/- ను ఎన్ నర్సింగ్ గౌడ్ స్వయంగా భరించారు.సమాజ సేవే లక్ష్యంగా స్థాపించిన అరుణ సేవా సమితి, అవసరంలో ఉన్నవారికి అండగా నిలుస్తూ నిజమైన సేవాస్ఫూర్తిని చాటుతోంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శం.




# విద్యార్థిని చదువు కొరకు ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 24**




శుక్రవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ చదువుకి ఎప్పుడు అండగా ఉంటా అంటూ మరొకసారి తన దాతృత్వాన్ని చాటుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రాములు తండా కి చెందిన బానోత్ మల్సుర్ కుమార్తె బానోత్ ప్రియ పంజాబ్ రాష్టం లోని డా.. బి.ఆర్.అంబేద్కర్ నీట్ జలంధర్ లో ఉచిత సీట్ సంపాదించి తను చదువుకుంటుంది. నిరుపేద కుటుంబం కావటం తో కాలేజీ నందు కట్టవలసిన కొన్ని ఫీజ్ లు కట్టలేక ఇబ్బంది పడుతు శుక్రవారం కట్టటానికి చివరి రోజు కావటం తో సురేష్ నాయక్ ని ఫోన్ ధ్వారా సంప్రదించి వారి పరిస్థితిని వివరించాగానే వెంటనే ఆ విద్యార్థినికి అవసరం అయినా 15,000/- రూపాయలు ఫోన్ పే ధ్వారా పంపి చదువుని ఎట్టి పరిస్థితిలో ఆపొద్దు అని ఏ అవసరం అయినా తనకి సమాచారం ఇస్తే తన వంతుగా సహాయం చేయటానికి వెనకాడను అని మాట ఇచ్చారు. సురేష్ నాయక్ చేసిన సహాయానికి విద్యార్థిని, తన తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు .


# విజవంతం అయిన ఘన్ పూర్ పంప్ హౌస్ ట్రయిల్ రన్

- వాగఅవతలి గ్రామాలకు నెరవేరిన సాగు నీటి కల
- ఘన్ పూర్ పంప్ హౌస్ ద్వారా 4వేల ఎకరాల ఆయకట్టకు సాగు నీరు
- 4 గ్రామాలకి, 13 చెరువు లకు అందనున్న సాగు నీరు
- రైతులకు శుభాకాంక్షలు... భూసేకరణ కు సహకరించిన త్యాగధనులకు పాదాభివందనం
- ఘన్ పూర్ పంప్ హౌస్ ట్రయిల్ రన్ సందర్భంగా సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్,,**







సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం ఘన్ పూర్ వద్ద నిర్మించిన ఘన్ పూర్ పంప్ హౌస్ నేడు అధికారులు ట్రయిల్ నిర్వహించిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.. సిద్దిపేట నియోజకవర్గం లోని వాగవతలి గ్రామాలకి సాగు నీటి కోసం నాడు కెసిఆర్ గారి ఆశీస్సులతో నీటి పారుదల శాఖ మంత్రి గా ఉన్న సమయం లో గండిపల్లి రిజర్వాయర్ ద్వారా సిద్దిపేట నియోజకవర్గం లోని ఈ వాగవతలి గ్రామాలకి నీటిని ఇవ్వాలని ప్రతిపాదన ఉండేదన్నారు. కానీ ఇక్కడి రైతులకు మేలు జరగదనే ఉద్దేశ్యం తో నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఘన్ పూర్ పంప్ హౌస్ ) ను మంజూరు చేశామని చెప్పారు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే పంప్ హౌస్ పనుల చివరి దశ వరకు పనులు పూర్తి అయ్యాయని కొద్దీ పనులు మిగిలిపోయాయాని ఈ ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టడం లో కొంత ఆలస్యం అయినప్పటికీ నేడు ట్రయిల్ రన్ చేయడం విజయవంతం కావడం వాగవతలి ప్రాంత రైతులకు శుభవార్త అని చెప్పారు..కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా పెద్దవాగుకు చేరే నీటిని ఘన్ పూర్ పంప్ హౌస్ కు 24 మీటర్ల ఎత్తు నుండి లిఫ్ట్ చేస్తామని, ఘన్ పూర్ పంప్ హౌస్ నుండి 24 మీటర్ల ఎత్తు నుండి కెనాల్ కు నీటిని పంప్ చేసి కెనాల్ ద్వారా వాగు అవతలి గ్రామాలకు సాగు నీరు అందనుందన్నారు.. ఇలాంటి గొప్ప కల సాకారం కావడం సంతోషం గా ఉందన్నారు.. ఈ పంప్ హౌస్ కెనాల్ ద్వారా ఘన్ పూర్, అక్కనపల్లి,గట్ల మాల్యాల, ఖాతా గ్రామాలలో 4142 ఎకరాల ఆయకట్టకు, ఘన్ పూర్ లో 4 చెరువులు, అక్కెన పల్లి లో 4 చెరువులు, గట్ల మాల్యాల లో 5 చెరువులకు నీరు రానున్నాయని చెప్పారు.. వాగు అవతలి గ్రామాల కల ఫలించిందని, సాగు నీటి కల సాకారం అయిందని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ పంప్ హౌస్ భూసేకరణకు సహకరించిన వారందరికీ పాదాభివందనాలని తెలిపారు..

# గణేష్ ఆధ్వర్యంలో చలివెంద్రం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చావా రామకృష్ణ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 24**

తిరుమలాయపాలెం మండలం మేకల తండా స్టేజి వద్ద గుగులోతు గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ . మండల ఎస్సై కూచిపూడి జగదీష్ అనంతరం వారి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ . యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ మండల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# డిజిటల్ సాధనాల ద్వారా సేకరిస్తున్న మొట్టమొదటి జనాభా గణన

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఎప్రిల్ 24**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండల కేంద్రంలో డిజిటల్ సాధనాల ద్వారా సేకరిస్తున్న మొట్టమొదటి జనాభా గణన ఇది అని ఆలేరు మండల సెన్సెస్ చార్జి అధికారి, తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు అన్నారు.శుక్రవారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న జనాభగణన రెండవ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు.ఈసారి జరిగే జనాభగణన ఎంతో ప్రత్యేకమైనది,విశిష్టమైనదని ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు తమ తమ సొంత స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి కుటుంబం నుండి సమాచారాన్ని సేకరిస్తారన్నారు.దీని ద్వారా దేశ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేసుకునే అవకాశం ఉందన్నారు.భారతదేశ ప్రజల ప్రయోజనం కోసం,వివిధ సంక్షేమ పథకాల ప్రణాళికల రూపకల్పన కోసం మూల సమాచారాన్ని జనాభాగణన అందిస్తుందని అన్నారు.అందువల్ల ఎన్యుమరేటర్లు కేవలం సమాచారం సేకరించడమే కాకుండా వారు ఒక జాతీయ నిర్మాణ కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతిరెడ్డి ఏఎస్ఓ మహేష్, భవాని,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ దీక్షాపరులకు ఉపసర్పంచ్ అన్న ప్రసాదం ఏర్పాటు

**రామడుగు: నేషనలిస్ట్ వాయిస్**

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోహనుమాన్ దీక్షాపరులకు ఉప సర్పంచ్ ఎండి హైదర్ కుల మతాలకు అతీతంగా అన్న ప్రసాదం ఏర్పాటు శుక్రవారం చేశారు మతం కంటే మానవత్వం గొప్పదని అన్ని మతాలు కోరుకునేవి శాంతి సమానత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలకపల్లి దేవమ్మ మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు లచ్చయ్య. మాజీ ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి. వార్డు సభ్యులు ఆకుల జగన్. అక్క రాజు గంగయ్య. జిల్లెల్ల సురేష్. మడుపు వేణు. చింతల తిరుపతి. పూదరి లత. భక్తులు బొల్లం రమేష్. అవుదుర్తి శ్రీకాంత్.జంగపల్లి అంజయ్య. వేముల నర్సయ్య. ఉడుత శ్రీనివాస్. మరియు అంగన్వాడీ టీచర్స్ ఆరోగ్య కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మత్స్యపారిశ్రామిక రామక్రిష్ణకాలనీ గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార లి.సంఘం ఎన్నికలను సంబందిత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి సాజిద్ పేర్కొన్నారు.చైర్మన్ గా బోళ్ల శంకర్, ఉపాధ్యక్షులుగా రేగుల శ్రీనివాస్,కోశాధికారి గా దాసరి తిరుపతి,డైరెక్టర్లుగా కోతి రాజ్ కుమార్,పండుగ శ్రీనివాస్,గంగు రాయమల్లు,కోతి మల్లేశం,గోనెల పర్శరాములు, గోనెల ఎల్లయ్య లు ఎన్నికైనట్లు తెలిపారు.నూతన కమిటీ సభ్యులకు ముదిరాజ్ సంఘ నాయకులు అభినందనలు తెలిపారు.



# ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఏప్రిల్ 24**

ఆర్టీసీ కార్మిక ఉద్యోగులు ఆత్మహత్య చేసుకోవద్దని తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా చండూరులో ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని,కుటుంబాలను అనాదాలను చేయొద్దని, కార్మికులు శాంతియుత మార్గంలో నిరసన కార్యక్రమాలు చేసి తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకు పోవాలని వారు కార్మికులను కోరారు. ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగ కార్మికులను పిలిచి చర్చలు జరిపి,వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎర్రజెల్ల లింగయ్య,బిఆర్ఎస్ మండల నాయకులు ఆవుల వెంకన్న, చెగాని చంద్రయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి జయంతి అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రేగూరి వాసవి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 24**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్లపక్షం దశమి రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుటకు ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి, మన శాసనసభ్యులు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, మరియు తుమ్మల నాగేశ్వరావు కి అభినందనలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగురి వాసవి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్పొరేట్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రే గురి హనుమంతరావు, వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోసపాటి కల్పన, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, మాజీ వర్తక సంఘ ప్రెసిడెంట్ ఎర్ర నాగేశ్వరరావు, వాసవి భవన్ అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం ఆర్యవైశ్య మండల నాయకులు పట్టణ నాయకులు అందరూ శుభాభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని ఆదివారం 26వ తారీకు సాయంత్రం నేలకొండపల్లిలో ఘనంగా వాసవి మాత జయంతోత్సవం నిర్వహిస్తామని తెలియజేశారు ఆర్యవైశ్య మహిళలతో ఘనంగాకుంకుమ పూజలు నిర్వహిస్తామని తెలియజేశారు

# వృత్తి నైపుణ్యం ఎంతో అవసరం

## -యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు-ప్రభుత్వ పథకాలతో ఆర్థిక స్వావలంబన సాధించాలి

## -నవ లిమిటెడ్ సేవలు అభినందనీయం- జిల్లా కలెక్టర్ అంకిత్

## -తాటాకులతో బుట్టల తయారీ వల్ల వచ్చిన నగదుతో కూడిన రూ.63821 చెక్కు అందజేత





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25(నేషనలిస్ట్ వాయిస్):**

నైపుణ్యాభివృద్ధితో యువతకు విస్తృత ఉపాధి లభిస్తాయని ప్రభుత్వ పథకాలతో ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ వారం కార్యక్రమాలలో భాగంగా పాల్వంచలో శుక్రవారం నవ ఒకేషనల్ లో నైపుణ్యాభివృద్ధి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కేంద్రంలో జరుగుతున్న కార్యకలాపాలను సమగ్రంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందుతున్న మహిళలు, పురుషులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మట్లాడి వారికి అందుతున్న శిక్షణ నాణ్యత శిక్షణ కాలవ్యవధి శిక్షణ అనంతర ఉపాధి అవకాశాలు ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు ఆదాయ సాధన అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. శిక్షణార్థుల అభిప్రాయాలను తెలుసుకుని శిక్షణను మరింత ఫలప్రదంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. శిక్షణ పొందిన అభ్యర్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలతో పాటు ప్రైవేటు సంస్థల్లో అలాగే విదేశాల్లో కూడా ఉపాధి పొందడం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. కొంతమంది స్వయం ఉపాధి ద్వారా తమ జీవనోపాధిని స్థిరపరచుకోవడం ప్రోత్సాహకరమని అన్నారు. ప్రస్తుత కాలంలో వృత్తి విద్యకు ఉన్న ప్రాధాన్యతను యువత సరిగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంప్రదాయ విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కలిగి ఉంటేనే ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. కేవలం డిగ్రీలు పొందడం సరిపోదని, ఉద్యోగ రంగం అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ స్కిల్స్‌ను అభ్యసించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం పరిశ్రమలు సర్వీస్ రంగాలు నైపుణ్యంతో కూడిన సిబ్బందిని కోరుకుంటున్నాయని వెల్డింగ్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ ఫిట్టింగ్ సోలార్ టెక్నాలజీ మెషిన్ ఆపరేషన్ డిజిటల్ సర్వీసులు వంటి రంగాల్లో శిక్షణ పొందిన వారికి మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ కోర్సులు తక్కువ కాలంలో నేర్చుకునే వీలుతో పాటు త్వరగా ఉపాధి పొందే అవకాశం కల్పిస్తాయని తెలిపారు. వృత్తి విద్య కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం కాకుండా స్వయం ఉపాధికి కూడా బలమైన మార్గం చూపుతుందని అన్నారు. శిక్షణ పొందిన యువత చిన్న స్థాయిలో యూనిట్లు ప్రారంభించి క్రమంగా వ్యాపారాలను విస్తరించుకోవచ్చని దీనివల్ల ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో జపాన్, రష్యా వంటి దేశాలు వృత్తి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పారిశ్రామిక అభివృద్ధి సాధిస్తున్నాయని అదే విధంగా మన దేశంలో కూడా నైపుణ్యాభివృద్ధి ద్వారా ఆర్థిక పురోగతిని సాధించవచ్చని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలు పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని యువత స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చేతివృత్తులకు గౌరవం పెంచుకుని చిన్న స్థాయిలో ప్రారంభించిన వ్యాపారాలను క్రమంగా అభివృద్ధి చేసుకుంటే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో ఏటీసీ కేంద్రాల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యం సాధించేలా విస్తృత కార్యక్రమాలు చేపడుతోందని సంప్రదాయ కోర్సులతో పాటు సోలార్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, ఆధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ పొందడం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని సూచించారు.

అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేయడంతో పాటు చేతివృత్తుల ద్వారా గత నెలలో సాధించిన ఆదాయానికి గుర్తింపుగా చెక్కులను అందజేశారు.

**ఉపాధి లక్ష్యంగా...**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా “నవ భారత్ వొకేషనల్ ఇనిస్టిట్యూట్” ద్వారా పరిసర ప్రాంతాల పేద యువతకు వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, సోలార్ టెక్నీషియన్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో నాణ్యమైన ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటివరకు 2200 మందికి స్టైఫండ్‌తో కూడిన శిక్షణ అందించగా, ప్రస్తుత సంవత్సరంలో 80 మందికి శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు.

మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి ఎమ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ...

మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి ఎమ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ 1975లో నవభారత్ సంస్థ ప్రారంభించిన నాటి నుండి సంస్థ అభివృద్ధితో పాటు పరిసర ప్రాంతాలలో మౌలిక వసతులకు ఆనాడే శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4600 మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని నవ ఒకేషనల్ ఇన్స్టిట్యూట్ నందు అనేక మందికి పైగా శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు.

అనంతరం అతిధుల చేతుల మీదుగా టాలీ వెల్డింగ్ యోగ్యత పత్రాలు, తాటాకులతో బుట్టల తయారీ వల్ల వచ్చిన నగదు రూ.63821 చెక్కును అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికార కేంద్ర ప్రతినిధి ఎమ్. శ్రీనివాసరావు, హెచ్.ఆర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్ శ్రీనివాసరావు సి.ఎస్ ఆర్ మేనేజర్, సిపిఓ సంజీవరావు, తహసీల్దార్ ధారా ప్రసాద్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి ఉపేందర్, ఏపీఎం వెంకయ్య, మహిళా సాధికారిక ప్రతినిధులు, నవ ఒకేషనల్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# హిందూ సమ్మేళనానికి న్యాయవాదులకు ఆహ్వానం

## -బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముధాల్కర్ ని కలిసిన సమ్మేళన కమిటీ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్):**




ఈ నెల 26న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించి సమ్మేళనం కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముధాల్కర్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సమ్మేళనం యొక్క ఉద్దేశాలు కార్యక్రమ వివరాలు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు. సమాజంలో ఐక్యత ధర్మ పరిరక్షణ సాంస్కృతిక విలువల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముధాల్కర్, జనరల్ సెక్రటరీ గడిపెల్లి మహేశ్వరరావు కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేసి న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సూచించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అన్ని న్యాయవాదులు హిందూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పి.వీరవర్ధనరావు, కార్యదర్శి లట్టి జగన్ మోహన్, ప్రచార కార్యదర్శి యెల్దండి పూర్ణచందర్ రావు, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పిల్లి రాజేశ్వరరావు, గౌరవ సలహాదారులు పలివెల సాంబశివరావు, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, శరత్, పప్పుల ప్రసాద్, నవీన్, దేవి ప్రసాద్, పి.నాగేశ్వరరావు, మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

**ఏప్రిల్ 24 నేషనలిస్ట్ వాయిస్ (ప్రతినిధి)**

ఏర్గట్ల: మండలంలోని బట్టపూర్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రగతిని గుర్తిస్తూ, స్థానిక సర్పంచ్ ప్రవీణ్ యాదవ్ మరియు ఉప సర్పంచ్ దయానంద్ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో భాగంగా చిన్నారుల విద్యకు ప్రాధాన్యతనిస్తున్నామని, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. చిన్నారుల చదువు పట్ల తల్లిదండ్రులు చూపిస్తున్న ఆసక్తిని వారు అభినందించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ సరస్వతి, కార్యదర్శి ప్రశాంత్, అంగన్‌వాడీ టీచర్లు ఎం. పద్మ, ఈ. పద్మ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరిగి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ నరేష్ యాదవ్ జన్మదిన వేడుకలు.....

**పరిగి, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,24**

పరిగి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు నరేష్ యాదవ్ గారి జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయన నివాసానికి చేరుకుని పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. నరేష్ యాదవ్ గారు ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని, ఆయన్ను ఆశీర్వదించాలని నాయకులు ఆకాంక్షించారు. అలాగే ఆయన సేవలను కొనియాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా మరింత గుర్తింపు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.







# హైకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు

## బీఆర్ఎస్ నాయకులు..... దోమ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజిరెడ్డి....

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,24**

హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బీఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించారు. రైతాంగ సంక్షేమం, వ్యవసాయ ప్రగతిపై మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు గారి చిత్తశుద్ధికి ఈ తీర్పు నిదర్శనమని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో (రేవంత్ రెడ్డి) కుట్రలకు న్యాయస్థానం చెక్ పెట్టిందని వారు ఆరోపించారు. దోమ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కే. రాజిరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, మండల అధ్యక్షులు గోపాల్ గౌడ్, వార్డ్ సభ్యులు మైనొద్దీన్, కోసునం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ–కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని, ప్రజల దృష్టి మళ్లించేందుకు చేసిన ప్రయత్నమని అన్నారు. అలాగే, కేసీఆర్ గారిపై కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు హైకోర్టు ముందు నిలబడలేదని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పేర్కొన్నారు. జస్టిస్ పి సీ ఘోష్ కమిషన్ వ్యవహరించిన తీరు ప్రాథమిక న్యాయ సూత్రాలకు, రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని న్యాయస్థానం స్పష్టం చేసిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ గారి పాలనను కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో ఆయన నాయకత్వం తిరిగి వస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సంఘాల డబ్బులు పక్కదారిపడితే చూస్తూ ఊరుకోం

## సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి హెచ్చరిక....

**దోమ, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,24**

దోమ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ గ్రామ అభివృద్ధి అంశాలపై సభ్యులతో చర్చించారు.గ్రామసభలో మహిళా సంఘాల పనితీరుపై సర్పంచ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా బుక్ కీపర్లు, వీఓఏలు వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ---మహిళా సంఘాల లోన్ల వసూళ్లలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. సంఘాల డబ్బులను కట్టిస్తామని చెప్పి కొందరు వ్యక్తులు తమ స్వంత అవసరాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.ఇలాంటి చర్యలు కొనసాగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకునేలా చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు. మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని, సభ్యులను ఇబ్బందులకు గురి చేసే వారిని సహించబోమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భీమయ్య మాట్లాడుతూ---సంఘ సభ్యుల నుండి ప్రతి నెల రూ.200 నుండి రూ.500 వరకు ఫైన్ పేరుతో వసూలు చేస్తున్నారని, ఆ డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గ్యామ, ఉపసర్పంచ్ కవిత, రమేష్ యాదవ్, వార్డ్ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా నిర్వహణ

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,24**

పటేల్ చెరువు తండ గ్రామపంచాయతీ పరిధిలోని కిచ్చన్న కుంట తండాలో మూడవత్ అనిత (భర్త ఠాగూర్) గారికి ఇండిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం శుభకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ పథకం కింద, పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శాంతి తులసి రామ్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇండిరమ్మ ఇల్లు పథకం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తోందని తెలిపారు. ఇలాంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతి తులసి రామ్, ఉపసర్పంచ్ గోపాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, తండా వార్డ్ సభ్యుడు రవి, తండా పెద్దలు రెడ్యానాయక్, భామిని భాయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

**దేవరకద్ర ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 99 ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమములలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, మహబూబ్ నగర్ అధ్వర్యములోశుక్రవారం దేవరకద్ర ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వయోవృద్ధుల కొరకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది. జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం గారు మాట్లాడుతు ఎండాకాలం లో వయోవృద్ధులు, ఆరోగ్యం పట్ల జాగ్రతగా ఉండాలని కోరారు. జిల్లా వైద్యఅధికారి డా. కృష్ణ గారు మలి వయస్సులో వృద్ధులు, సమయానికి తింటు, మందులు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమములో డా. శరత్ చంద్ర, సీనియర్ సిటిజన్ మండల కమిటి సభ్యుడు రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు, దాదాపు 23 మంది వయోవృద్ధులు వైద్య సలహాలు అందించారు.







# ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపద

## -జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన-ఘనంగా పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం






**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్):**

ఆరోగ్యవంతులైన పౌరులే దేశానికి అసలైన సంపదని జిల్లా అడిషనల్ కలెక్టర్ విద్యాచందన అన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం మీటింగ్ హాల్లో జిల్లా మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి జె.స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే, అక్షరభ్యాసం, అన్నప్రసనా, గర్భిణీలకు శ్రీమంతాలు, జిల్లా స్థాయిలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి సిడిపివోలకు, సూపర్వైజర్లకు, పోషణ అభియాన్ సిబ్బందికి, అంగనవాడి టీచర్లకు మేమేంటో ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అదనపు కలెక్టర్ విద్యచందన మాట్లాడుతూ ఆరోగ్యవంతులైనా పౌరులే దేశానికి అసలైన సంపదని మనం తీసుకునే ప్రతి ముద్ద మన ఆరోగ్యానికి పెట్టుబడి కావాలన్నారు. ఈ పోషణ పక్వాడా స్పూర్తిని ఈ 15 రోజులే కాకుండా ఏడాది పొడవునా కొనసాగించే విధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందించి అంగన్వాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని కోరారు. 2026 పూర్తి అయ్యే నాటికి మన జిల్లా పోషకాహార లోప రహిత జిల్లాగా నిర్మించుకోవాలనే లక్ష్యంగా పెట్టుకొని క్షేత్రస్థాయిలో సిబ్బంది పని చేయాలని కేవలం ఆహారం తినడం వేరు, శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు అందేలా పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వేరు అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ పోషణ పక్వాడ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 2061 అంగనవాడి కేంద్రాలలో నమోదైన లబ్ధిదారులతో పాటు ప్రజలలో కూడా పౌష్టికాహార విలువలపై అవగాహన పెంపొందించామని తెలిపారు. ఒక బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే మొదలవుతుందని గర్భిణీ స్త్రీలు ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లతో పాటు ఆకుకూరలు పాలు గుడ్లు వంటి బలమైన ఆహారం తీసుకోవాలన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల ఆ బిడ్డకు జీవితాంతం అవసరమైన రోగనిరోధక శక్తి లభిస్తుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని అంగన్వాడి కేంద్రాలలో కాలానుగుణంగా సామూహిక వేడుకలైన అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతాలు నిర్వహించినట్లయితే పౌష్టికాహార విలువలపై ఆరు సంవత్సరాలలోపు పిల్లల ఎదుగుదలపై మరింత అవగాహన కల్పించినట్లయితే ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగనవాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యసించిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడంతోపాటు అన్న ప్రాసన అక్షరాభ్యాసం శ్రీమంతాలు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అత్యున్నత ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీలత, వైద్య విద్య శాఖ అధికారులు సతీష్, డాక్టర్ రాకేష్, జిల్లాలోని సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగనవాడి టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, జిల్లా మహిళా సాధికారిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు తూట్లు పొడిచిన బిజెపి

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్):**



డీ లిమిటేషన్ ముసుగులో మహిళా రిజర్వేషన్ బిల్లుకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై.శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కూలీ లైన్ 55వ డివిజన్ లో జరిగిన మహిళ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ప్రతిపక్షాలు ఎప్పుడూ అనుకూలమేనని పేర్కొన్నారు. 2011లోనే సోనియా గాంధీ కాంగ్రెస్ నేతృత్వంలో కొనసాగిన యూపీఏ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును రాజ్యసభలో ఆమోదించడం జరిగిందని తెలిపారు. లోక్ భలో ఆనాడు బిజెపి మిత్రపక్ష పార్టీలు ఈ బిల్లును అడ్డుకోవటం జరిగిందని చెప్పారు. తిరిగి 2014నుండి అధికారంలో ఉన్న బిజెపి మోడీ సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రతిపక్షాలు మహిళా సంఘాలు దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా తిరిగి 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ ప్రతిపక్షాల పక్షాల సపోర్టుతో చట్టంగా రూపొందించడం జరిగిందని చెప్పారు. కానీ మోడీ ప్రభుత్వం 2024లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఈ బిల్లును అమలు చేయకుండా 2026- 27 సెన్సెక్స్ ప్రకారంగా జనాభా లెక్కల ప్రకారంగా డిలిమిటేషన్ చేసి సీట్లు పెంచిన తర్వాత రిజర్వేషన్లు మహిళలకు ఇస్తామని ఎన్డీఏ ప్రభుత్వం అడ్డుకట్ట వేయటం జరిగిందని దీన్ని దేశ ప్రజలు మహిళలు గమనించాలని చెప్పారు.

తిరిగి దేశంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఆగమేఘాల మీద మహిళల మీద కపట ప్రేమను వలకబోస్తూ డీలిమిటేషన్ తో లింకు పెట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అమలకు 131 రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెట్టడం జరిగిందని దీనిని కాంగ్రెస్ ప్రతిపక్షాలు వ్యతిరేకించిన విషయం దేశ ప్రజలందరికీ తెలుసని డిలేమిటేషన్ వలన దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు కోల్పోయి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెరిగి తిరిగి బిజెపి అధికారంలో రావడానికి బిజెపి సాగిస్తున్న కుట్రపూరిత వైఖరిని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ గాంధీ దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు గళం విప్పటం జరిగిందని చెప్పారు. డి లిమిటేషన్ తో లింకు లేకుండా 2023 నుండి చట్టం రూపంలో అమలులోకి వచ్చిన రిజర్వేషన్ బిల్లును 2024 ఎన్నికల్లో ఎందుకు అమలు చేయలేదని ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

బిజెపి మోడీ సర్కార్ అవలంబిస్తున్న కుట్రపూరిత విధానాలను దేశ ప్రజలు మహిళలు మేధావులు గమనిస్తున్నారని ఇప్పటికైనా కుట్ర పూరిత విధానాలు మానుకొని చిత్తశుద్ధితో మహిళా రిజర్వేషన్లు బిల్లును అమలు చేసి చట్టసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు ఇవ్వాలని, డి లిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా రాజ్యాంగబద్ధంగా సీట్ల సంఖ్యను పెంచాలని తద్వారా ఈ దేశ ఐక్యతకు భంగం కలగకుండా ప్రజాస్వామ్య సూత్రాలకు ఆటంకం కలగకుండా చూడాలని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్, మాజీ కౌన్సిలర్ యరమల ఇందిర, మహిళ కాంగ్రెస్ నాయకులు ఇరుగురాల లక్ష్మి, గూడెపు నాగమణి, చిప్పా లక్ష్మీ, పొట్లకాయల నాగమణి, కార్ శోభ, బండి సుభద్ర, లక్ష్మి, వాడపల్లి సావిత్రి, కర్నాటి శోభ, బండి భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులకు అఖిలపక్షం మద్దతు

## - పోరాటం చేయాలే తప్ప ప్రాణాలు తీసుకోవద్దు

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హితవు

**కొత్తగూడెం,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

తెలంగాణ ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మె విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆర్టీసీ సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉందని అన్నారు. ఆర్టీసీ జాబ్ ఆధ్వర్యంలో మూడోరోజు ఉధృతంగా కొనసాగుతున్న సమ్మెలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని మాట్లాడారు. కార్మికులు పట్టుదలతో తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాడాలే కానీ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కార్మికుల ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. ఆర్టీసీ సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో మద్దతునిస్తుందని, తానే ముందుండి సమ్మెకు నాయకత్వం వహిస్తానని తెలిపారు. కార్మికులు ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని, శాంతియుతంగా సమ్మె నిర్వహించాలని ఎలాంటి పరిస్థితుల్లోనూ ప్రాణాలు తీసుకోవద్దని కోరారు. అనంతరం కొత్తగూడెం మేయర్ మూడు గణేలిష్, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జై భీమ్ రావు పార్టీ రాష్ట్ర నాయకుడు యెర్ర కామేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజాపన్న నాయకులు మధు, సంజీవ్, సురేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, భారతీయ జనతా పార్టీ నాయకుల తో పాటు పలు పార్టీలకు కార్మిక సంఘాలకు చెందినవారు మాట్లాడుతూ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఆర్టీసీ జేఏసీ నాయకులు బి.ఎన్.రావు, నజీర్, భాస్కర్, సరస్వతి, రేణుక, రహంతుల్లా, సైదులు, శేషు, రాటి పాల్గొన్నారు. కాగా మృతిచెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్‌కు నివాళులర్పిస్తూ ఆయన చిత్రపటాన్ని ప్రదర్శించారు.

# పూర్తిస్థాయిలో బొగ్గు రవాణాకు ఏర్పాట్లు

-ఇక్కడ నుండి రోజుకు 50 వేల టన్నుల వరకు బొగ్గు రవాణా జరపాలి

-ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి ఈ ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలి

-నైనీ బొగ్గు రవాణాకు ప్రత్యేక చొరవ చూపించాలి-సమీక్షా సమావేశంలో సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం






**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్):**

ఏడాదికి కోటి టన్నులకు పైగా బొగ్గు రవాణా జరుపుతున్న జేవీఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ లో సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ ప్లాంటు నుండి పూర్తి స్థాయిలో బొగ్గు రవాణా జరిగే విధంగా చూడాలని సగటున రోజుకు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. అలాగే ఒడిశా లోని నైనీ బ్లాక్ నుండి ఏడాది 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని బొగ్గు రవాణాలో తలెత్తిన అవరోధాలను అధిగమించాలని స్థానిక ప్రభుత్వ అధికారులు ప్రజల సహకారంతో లక్ష్యాలు సాధించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం సింగరేణి భవన్ లో ఆయన ఈ రెండు కీలక అంశాల పైన ఉన్నతాధి కారులు సంబంధిత అధికారులతో సమీక్షించారు. సత్తుపల్లి ఏరియా నుంచి ప్రతీ రోజు సుమారు 50 వేల టన్నుల బొగ్గు రవాణా చేయాల్సి ఉంటుందని కోల్ బంకర్లలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను పరిష్కరించుకొని ఏరియా నుంచి బొగ్గు రవాణాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆయన తెలిపారు.

సత్తుపల్లి ఏరియాలో గల జేవీఆర్-2 ఓపెన్ కాస్ట్ గని నుండి ఈ ఆర్థిక సంవత్సరం 11 మిలియన్ టన్నుల బొగ్గును కిష్టారం ఓపెన్ కాస్ట్ గని నుండి 24 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని సగటున రోజుకు సుమారు 45 నుండి 50 వేల టన్నుల బొగ్గు జేవీఆర్ సి.హెచ్.పి నుండి వినియోగదారులకు రవాణా జరపాల్సిన అవసరం ఉంటుందని కనుక సి.హెచ్.పి ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి తగు చర్యలను చేపట్టాలని ఛైర్మన్ ఆదేశించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ సి.హెచ్.పి సంపూర్ణ వినియోగానికి చేపడుతున్న చర్యలను వివరించారు. కాగా ఒడిశా రాష్ట్రం లోని నైనీ బొగ్గు బ్లాకుకు ఈ ఏడాది 6 మిలి యన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించామని బొగ్గు ఉత్పత్తితో పాటు బొగ్గు రవాణా కూడా సమర్ధంగా జరపాలన్నారు. అక్కడ కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తవడానికి కొంత సమయం పడుతుంది కాబట్టి ఈలోపు సమీపంలోని రైల్వే సైడింగులకు రోడ్డు మార్గం ద్వారా బొగ్గును రవాణా చేయాలని ఈ విషయంలో స్థానిక ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజల సహకారాన్ని తీసుకోవాలని సూచించారు. నైనీ బొగ్గు బ్లాక్ నుండి సమీపంలోని రైల్వే సైడింగుల వరకు బొగ్గు రవాణా జరపడానికి తీసుకుంటున్న చర్యలను జనరల్ మేనేజర్ బైద్య వివరించారు. అలాగే ఈ గనిలో పనిచేయడానికి కావలసిన అధికారులు కార్మికులు సూపర్వైజర్ సిబ్బంది అవసరాన్ని కూడా ఆయన ఛైర్మన్ కు నివేదించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్)ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్)కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈ అండ్ ఎం)ఎం.తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)బి.వెంకన్న, జనరల్ మేనేజర్(మార్కెటింగ్ కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భాషా పద్ధతి మార్చుకోండి..

## - అబద్ధపు ప్రచారాలు మానుకోండి..

## - మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.





**దేవరకద్ర ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి విషయం మరిచిపోయి ఇష్టం వచ్చినట్లుగా వేరే లాంగ్వేజ్ తో మాట్లాడడం ఇది సరైన పద్ధతి కాదని ముందు ఎమ్మెల్యే భాషా పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో మాకు కూడా ఎలా మాట్లాడాలో తెలుసా అని స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజలు అవకాశం ఇచ్చారని మొదట్లో మేము ఏం అనలేదు. అని ఆయన చెప్పారు.

మా మీద అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారు. అని ఆయన అన్నారు.

రాజకీయాల్లోకి చదువుకున్న వాళ్ళు వస్తే ప్రజలకు మంచి జరుగుతుందని భావిస్తాం ఆయన చెప్పారు.

సివిల్ ఇంజినీర్ గా సొంతంగా ఆలోచించి కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా 11 గ్రామాలకు సాగునీరు అందించాం. అని ఆయన తెలిపారు.

పెద్ద వాగు,ఊక చెట్టు వాగుల మీద 36 చెక్ డ్యాంల నిర్మాణం చేశాం. అని ఆయన తెలిపారు.

రెండు వాగులను సజీవంగా ఉంచినం. అని ఆయన చెప్పారు.

అతి తక్కువ ఖర్చుతో బండర్ పల్లి వద్ద చెక్ డ్యామ్ నిర్మించాం. అని ఆయన చెప్పారు.

కరివెన రిజర్వాయర్ పాలమూరు ప్రాజెక్టు డిజైన్ లో లేదు... సొంతంగా అక్కడ తిరిగి అక్కడ రిజర్వాయర్ నిర్మాణం చేయొచ్చని కేసీఆర్ నీ ఒప్పించినం. అని ఆయన తెలిపారు.

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అడ్వకేట్...

ఆయన న్యాయవాద తెలివి అక్రమ కేసులు,సెక్షన్ లు, ఎఫ్ ఐ ఆర్,ఛార్జ్ షీట్ ఎలా ఫైల్ చేయాలో చెప్తున్నాడు. అని ఆయన అన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ అక్కడ స్థలం మార్చమని అడిగితే కేసు పెట్టి జైలులో వేశాడు. అని ఆయన తెలిపారు.

పదేండ్ల నుండి ఉన్న కేసులు బయటకు తీసి జైలుకి పంపారు.అని అన్నారు.

రేపు వెంట ఉండే కాంగ్రెస్ నాయకులకు ఇదే గతి పడుతుంది. అని ఆయన అన్నారు.

కురుమూర్తి స్వామి సాక్షిగా చెప్తున్న నల్లమట్టిలో అవినీతి చేయలేదు. అని ఆయన తెలిపారు.

రిజర్వాయర్ లు కట్టాలంటే కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి అవసరం వుంటుంది. అని ఆయన అన్నారు.

చెరువుల్లో మట్టి తీసి రిజర్వాయర్ నిర్మించాం..చెరువుల్లో నీటి నిల్వ పెంచినం. అని ఆయన తెలిపారు.

మిషన్ కాకతీయలో చెరువుల్లో మట్టి తీస్తే కాంట్రాక్టర్ లకు డబ్బులు ఇచ్చినం.

కురుమూర్తి స్వామి దగ్గరికి వెళ్దాం..ప్రమాణం చేద్దాం. అని ఆయన అన్నారు.

నల్లమట్టి అమ్ముకోలేదని నేను ప్రమాణం చేస్తాను. అని అని అన్నారు.100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా అని నువ్వు కురుమూర్తి స్వామి దగ్గర బాండు పేపర్లు రాసి సంతకం పెట్టావ్. అవి కురుమూర్తి దేవస్థానం వద్దకు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఇద్దరం పోదాం. దేవుడు ఎవరు శిక్షిస్తాడో చూద్దాం. అని ఆయన అన్నారు.

నీ పని తీరు మీద నమ్మకం ఉంటే రాజీనామా చేసి పోటీ చేయాలి. అని ఆయన డిమాండ్ చేశారు.

నువ్వు గెలిస్తే నేను ఎమ్మెల్యే గా మళ్ళీ పోటీ చేయను. అని ఆయన తెలిపారు.

కరివెన ప్రాజెక్ట్ పెండింగ్ పనులు ఎందుకు చేయడం లేదు. అని ఆయన ప్రశ్నించారు.

ఎర్రమట్టి, నల్లమట్టి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం సాధ్యం కాదు

ని సొంత తెలివితేటలతో చేయాగలిగితే చెయ్యండి ఎట్లా చేస్తావో చూస్తా? ఒకవేళ చేస్తే అభినందిస్తాం అని ఆయన చెప్పారు.మా నాన్న చనిపోతే 2004 లో రాజకీయాల్లోకి వచ్చాను. అని ఆయన తెలిపారు.జిల్లాలో అత్యధిక మెజారిటీతో జెడ్పీటీసీ గా గెలిచాను..

ఎవరు ఇలా లేరు. అని ఆయన అన్నారు.ఓడిపోయినా కలిసినపుడు మంచిగా పలకరించుకుంటాం. అని ఆయన తెలిపారు.దేవరకద్ర నియోజకవర్గంలో ఎక్కువ అక్రమ కేసులు పెట్టారు. అని ఆయన చెప్పారు.ఉమ్మడి జిల్లా లోనే దేవరకద్ర రికార్డుల్లోకి ఎక్కింది. అని ఆయన తెలిపారు.డిసెంబర్ 9 వరకు టైమ్ ఇస్తున్నాను...పద్ధతి మార్చుకోవాలి. అని ఆయన ఎమ్మెల్యేకు హితువు చెప్పారు.జిల్లాలో ఇతర నియోజకవర్గంలో మొదటిసారి ఎమ్మెల్యేలు అయిన వారు ఉన్నారు. అని ఆయన తెలిపారు.

వారి ప్రవర్తన,భాష ఈ విధముగా లేదు. అని ఆయన అన్నారు.

నిజాయితీగా రాజకీయల్లోకి వచ్చినం..

కాంట్రాక్టర్ గా వచ్చాను.. ఎమ్మెల్యే అయ్యాను. అని ఆయన తెలిపారు.నువ్వు అడ్వకేట్ గా వచ్చి ఎమ్మెల్యే అయిన తరువాత... కాంట్రాక్టర్ అయ్యావ్. అని ఆయన అన్నారు.

నీ తమ్ముడు చెక్ డ్యామ్ లు కడితే అపుడే కొట్టుకుపోయింది. అని ఆయన తెలిపా రు.

నియోజకవర్గంలో ఇసుక దందా జరుగుతుంది. అని ఆయన ఆరోపించారు.ప్రతి మండలంలో జోరుగా అక్రమ దందా జరుగుతుంది..ప్రతి బండికి ఓ రేట్ కట్టి వసూలు చేస్తున్నారు. అని ఆయన అన్నారు.

ఎన్నికల అఫిడవిట్ లో నా ఆస్తుల వివరాలు ఉన్నాయి. ముందు అవి తెలుసుకో అని అని అన్నారు.

ఆస్తుల వివరాలు అఫిడవిట్ లోవి కాకుండా ఎక్కువ ఉంటే చెప్పు...ప్రజలకు ఇచ్చేస్తా.. అని ఆయన సవాల్ విసిరారు.అడ్వకేట్ వృత్తి చేసే కొల్లూరు లో వంద కోట్లు పెట్టీ కొన్నవా? అని ఆయన ప్రశ్నించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ అందరికి వచ్చినట్టే దేవరకద్రకు వచ్చింది. అని ఆయన అన్నారు.

స్థలం మార్చమని అడిగితే పరిశీలిస్తా అని చెప్పకుండా ...మొండిగా అక్కడే కడతా అంటున్నావ్. ఇది ఇంతవరకు సమాజం అని ఆయన ప్రశ్నించారు.

దేవరకద్రలో ఎక్కడికెళ్ళినా కేసీఆర్ ,నా ఆనవాళ్ళు ఉంటాయి. అని ఆయన అన్నారు.

మేము తెచ్చిన పనులకు బోర్డు లు పెట్టడం అలవాటు అయింది. అని ఆయన అన్నారు.

కూకట్ పల్లి లో ఏం చేస్తున్నావో తెలుసు త్వరలోనే నీ గురించి బాంబు పేలుస్తామని ఆయన తెలిపారు.

బాష మార్చుకో పోతే వీడియోలు, ఫోటో లు బయటికి వస్తాయి అని ఆయన అన్నారు. ఈ సమాజంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, నరేందర్ రెడ్డి, కర్ణం రాజు, ఆంజనేయులు, యుగంధర్ రెడ్డి వే ణుగోపాల్, కొండారెడ్డి, రవీందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాలరాజ్, సిరాజ్, సంతోష్ రెడ్డి, రాము, ఇది గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# బీమాతో ప్రతి కుటుంబానికి ధీమా

## - ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సత్య ప్రకాష్

**దేవరకద్ర : ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

బీమా చేయడంతో ప్రతి కుటుంబం బీమాతో జీవించవచ్చని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సత్య ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ రాహుల్ అన్నారు. శుక్రవారం దేవరకద్ర ఎస్బిఐ బ్రాంచ్ లో పెద్దరాజ అమ్మర్ గ్రామానికి చెందిన రవి దంపతుల కుమారుడు శ్రీధర్ బ్యాంకులో వెయ్యి రూపాయల జీవిత బీమాను చేసుకోవడం జరిగింది.రోడ్డు ప్రమాదంలో గత మూడు నెలల కిందట మరణించడంతో వెయ్యి రూపాయల బీమా కు గాను ఆ కుటుంబానికి రూ 20 లక్షల చెక్కును అందజేసినట్లు తెలిపారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులకు 20 లక్షల చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ ఇన్సూరెన్స్ మేనేజర్ సంతోష్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




# త్వరలో విడుదల కానున్న గూడచారి 2 సినిమా

## - సినీ నటుడు అడవి శేషు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

తాను నటించిన గూఢాచారి-2 సినిమా త్వరలో విడుదల కాబోతుందని సినీ నటుడు అడవి శేషు తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలో నూతనంగా ఆధునికీకరించిన రంగమహాల్ థియేటర్ ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అడవి శేషు విలేకరులతో మాట్లాడుతూ తాను నటించిన డెకాయిట్ సినిమా విజయవంతంగా ప్రదర్శనమవుతుండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. డెకాయిట్ మూవీ ప్రమోషన్లలో తాను ఎంజాయ్ చేస్తున్నానని తెలిపారు. మహిళలకు నచ్చిన సినిమా డెకాయిట్ అని, ఈ సినిమా క్లైమాక్స్ చాలా అద్భుతంగా తీశారని చెప్పారు. గూడచారి 2 సినిమాతోపాటు మరో రెండు ప్రేమ కథా చిత్రాలు చేస్తున్నానని తెలిపారు. తన సినిమాలను ఆదరిస్తున్న ప్రేక్షక దేవుళ్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# బాలికపై లైంగికదాడి కేసు

## - భీమవరం డిఎస్పీపై

## హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

భీమవరం డీఎస్పీపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భీమవరానికి చెందిన ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఫిర్యాదును వెనక్కు తీసుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని న్యాయస్థానాన్ని బాలిక తల్లి ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ఈ కేసును ఉపసంహరించుకోవాలని బాధితురాలిని పోలీసులు బెదిరించడం ఏమిటని హైకోర్టు ప్రశ్నించింది. బాలికకు అండగా ఉండాల్సిన పోలీసులే ఇలా చేస్తే ఎలా? అని న్యాయస్థానం మందలించింది. 'ఫిర్యాదు వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని చెప్పడానికి సిగ్గుగా అనిపించడం లేదా' అని డీఎస్పీని హైకోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలు ఉన్నాయని మీరు ఎలా చెబుతారు. దేవుడు మీకేమైనా దివ్య దృష్టి ఇచ్చాడా? అని నిలదీసింది. రాజకీయ కారణాలా లేక ఇతర కారణాలా అనేది సంబంధిత కోర్టు తేలుస్తుందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని డీఎస్పీపై కోర్టు మండిపడింది. డీఎస్పీ వివరణ సంతృప్తికరంగా లేదని కేసు రికార్డులతో తమ ముందు హాజరు కావాలని జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# అత్యాచారం, హత్యాచారం కేసు

## - రాహుల్ మీనాకు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

రాజస్థాన్, ఢిల్లీ రాష్ట్రాల్లో అత్యాచారం, హత్యాచారం కేసుల్లో అరెస్టు చేసిన నిందితుడు రాహుల్ మీనాకు నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీ విధించింది న్యాయస్థానం. ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేసిన కేసుల్లో అతన్ని పోలీసులు గురువారం నాడు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని స్టేట్మెంట్‌ను రికార్డు చేశారు. ఆ సమయంలో పోలీసులకు చుక్కలు చూపించాడు నిందితుడు రాహుల్. విచారణ సమయంలో నిందితుడు తన స్టేట్మెంట్‌ను పలుమార్లు మార్చి చెప్పినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు. అనంతరం నాలుగు రోజుల కస్టడీ కోరుతూ ఢిల్లీ పోలీసులు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా 'నా వల్ల నేరం జరిగింది.. తప్పు జరిగిపోయింది' అంటూ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దీపికా థాకరన్ ఎదుట రాహుల్ మీనా నేరం ఒప్పుకున్నాడు. విచారణ అనంతరం నిందితుడిని నాలుగు రోజుల పాటు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అప్పగించింది. రాజస్థాన్‌లోని అల్వార్‌లో మంగళవారం రాత్రి తన స్నేహితుడి భార్యపై నిందితుడు రాహుల్ మీనా అత్యాచారం చేశాడు. ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఓ వ్యాన్‌ను రూ.6 వేల కిరాయికి మాట్లాడుకుని ఢిల్లీకి బయలుదేరాడు. అక్కడికి చేరిన తర్వాత నగదు చెల్లించకుండానే పారిపోయాడు. గతంలో కైలాష్ హిల్స్ ప్రాంతంలో తాను పని చేసిన ఇంటి వద్దకు చేరుకున్నాడు. యజమాని, అతని భార్య జిమ్‌కి వెళ్లడంతో ఉదయం 6:30 గంటలకు ఇంట్లోకి ప్రవేశించాడు. ఒంటరిగా ఉన్న యజమాని కుమార్తెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మొబైల్ ఛార్జర్ వైర్‌తో ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం విలువైన వస్తువులు దోచుకుని పరారయ్యాడు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గతంలో అక్కడ పని చేసిన సమయంలో నగదు విషయంలో అవకతవకలకు పాల్పడడంతో అతన్ని పని నుంచి తీసేశారు యజమాని. దాన్ని మనసులో పెట్టుకుని ఈ దారుణానికి ఒడికట్టాడు. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరిపై అత్యాచారం చేసి అందులో ఒకరిని హత్య చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసుల కస్టడీలో నిందితుడు ఇంకా ఎలాంటి విషయాలు వెల్లడిస్తాడో వేచి చూడాల్సిందే.

# కేరళను ఠారెత్తిస్తున్న ఎండలు

## - గతంలో ఎప్పలూ లేనంతగా ఉష్ణోగ్రతలు

## - స్వీయ నిర్బంధంతో ఇంట్లోనే ఉండాన్న సిఎం

**తిరువనంతపురం,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

కేరళలో గత రెండు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఆ రాష్ట్రంలో అధిక తేమతో కూడిన త్రీవమైన వేడి కనీసం ఏప్రిల్ 27 వరకు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ డైరెక్టర్ నీతా కె. గోపాల్ వెల్లడించారు. వడదెబ్బకు ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఒకరిద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ కోవిడ్-19 తరహాలో ఇప్పుడు సెల్ఫ్ లాక్ డౌన్ అంటే స్వీయ నిర్బంధం పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండ తగిలే సమయాల్లో నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా ఉండేందుకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య అనవసర ప్రయాణాలు, బహిరంగ ప్రదేశాలలో పనులు మానుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. అలాగే ఈ సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సమావేశాలు, క్రీడా కార్యక్రమాలు నిషేధించనున్నట్లు వెల్లడించారు. వడగాలుల హెచ్చరికల దృష్ట్యా, పాలక్కాడ్, కొల్లాం, త్రిస్సూర్ జిల్లాల్లో పండుగల సమయంలో పగటిపూట జరిగే ఏనుగుల ఊరేగింపులు, బాణాసంచా ప్రదర్శనలను నివారించాలని లేదా వాయిదా వేయాలని ఆయన ఆదేశించారు. అలాగే ప్రయాణికులకు, ప్రజలకు తాగునీటిని అందించడానికి నీటి ట్యాంకులను, నీడ ఉన్న విశ్రాంతి ప్రదేశాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, కుటుంబశ్రీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలసట లేదా వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఎండదెబ్బకు ఎవరైనా ఇబ్బంది పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తరలించి వైద్య సహాయం అందించాలని విజయన్ కోరారు..

# వందేమాతరం సామూహిక గీతాలపన

## - మోడీని ఆహ్వానించేందుకు బిజెపి ఆఫీస్‌కు వెళ్లా

## - మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

గత కొంతకాలంగా మాజీ మంత్రి మల్లారెడ్డి బీజేపీలో చేరతారంటూ వస్తున్న వార్తలకు కోడలు ప్రీతి రెడ్డి చెక్ పెట్టారు. శుక్రవారం ఉదయం ప్రీతి రెడ్డి బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అనంతరం ప్రీతి మాట్లాడుతూ.. తాను కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో టచ్‌లో ఉన్నది వాస్తవమే అని అన్నారు. అయితే బీజేపీలో చేరతానంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. సామూహిక వందేమాతర గీతాలాపన కోసం మోదీని కలిసి ఆహ్వానించినట్లు చెప్పారు. మోదీ వస్తే పెద్ద ఈవెంట్ అవుతుందన్నారు. అందులో భాగంగానే శుక్రవారం బీజేపీ కార్యాలయంలో చంద్ర శేఖర్ తివారీని కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. 'మా మామ మల్లారెడ్డి బీఆర్ఎస్‌లోనే ఉంటారు' అంటూ ప్రీతి రెడ్డి తేల్చిచెప్పారు. ఇటీవల కుటుంబసభ్యులతో సహా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మల్లారెడ్డి కలిసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మల్లారెడ్డి బీజేపీలో చేరబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరిగింది. తాజాగా బీజేపీ కార్యాలయానికి ప్రీతి రెడ్డి రావడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ప్రధానిని ఎందుకు కలిశారో చెప్పి.. ఈ ప్రచారానికి మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి ఫుల్‌స్టాప్ పెట్టేశారు.

# ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత

## - శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపోకు తీసుకెళ్లకుండా అడ్డంకులు

## - పోలీసుల తీరుపై మండిపడ్డ ఆర్టీసీ కార్మికులు

## - డిపోకు తీసుకెళితే నష్టమేంటని బండి సంజయ్ ప్రశ్న

**వరంగల్,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముత్తోజిపేటలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆత్మహత్య చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతదేహాన్ని డిపో వరకు తీసుకెళ్లేందుకు కార్మికులు యత్నించారు. నర్సంపేట డిపో వద్ద మృతదేహానికి నివాళు లర్పిస్తామని చెప్పారు. అందుకు పోలీసులు అంగీకరించలేదు. మృతదేహాన్ని తీసుకెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా కార్మికులు నినాదాలు చేశారు. శంకర్‌గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో శంకర్ గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోనకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యత్నించారు. దీంతో పోలీసులను వారిని అడ్డుకుని అరెస్టు చేశారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్తుండగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సహా బీఆర్ఎస్ నాయకులు, కార్మికులు అడ్డుకుని వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట డిపోకు తీసుకెళ్లకుంటే శంకర్ గౌడ్ ఆత్మ శాంతించదని అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోకి శంకర్‌గౌడ్ మృతదేహాన్ని తరలించేదాకా కదిలేది లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. శంకర్‌గౌడ్ మృతదేహాన్ని నర్సంపేట డిపోకు తీసుకెళితే అభ్యంతరం ఏంటని పోలీసులను ప్రశ్నించారు. పోలీసులు అనవసరంగా అడ్డుకుని ఎందుకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్టీసీ డిపోకు తరలించాలని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఆయనను కడసారిగా చూసి నివాళి అర్పిస్తే నష్టమేంటన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కి వరంగల్ పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాలను వివరించారు. అయితే శంకర్‌గౌడ్ కుటుంబ సభ్యులు, ఆర్టీసీ కార్మికుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్న కేంద్ర మంత్రి సూచించారు. 22 ఏళ్లపాటు నర్సంపేట ఆర్టీసీ డిపోలో శంకర్‌గౌడ్ సేవలందించారని, అక్కడికి తీసుకెళితేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని ఆర్టీసీ కార్మికులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# ఆర్టీసీ సమ్మెకు బలయిన శంకర్‌గౌడ్

## - పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం

## - చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి

## - సిఎం రేవంత్ సంతాపం, మంత్రి పొన్నంల సంతాపం

**హైదరాబాద్,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**



ఆర్టీసీ సమ్మెపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ నర్సంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చెందారు. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. అపోలో ఆస్పత్రిలో శంకర్ గౌడ్ మృతదేహానికి పోస్టుమార్టం పూర్తైంది. బంధువులకు శంకర్ గౌడ్ మృతదేహాన్ని అప్పగించారు. స్వస్థలానికి శంకర్ గౌడ్ మృతదేహం తరలించారు. గురువారం ఆర్టీసీ డ్రైవర్ పెట్రోల్ పోసుకొని నిప్పంటిచుకున్న విషయం తెలిసిందే. గత రెండ్రోజులుగా ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మెలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అనేక చోట్ల కార్మికులు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలోనే వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సమ్మెలో పాల్గొన్న శంకర్‌గౌడ్(55) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఆయనను వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే 80 శాతం కాలినగాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. అత్యక్రియలకు ప్రముఖ రాజయకీయ నాయకులు హాజరుకానున్నారు. మరోవైపు.. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ బలవన్మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ప్రార్థించారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచిందని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేస్తుందని గుర్తు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఆర్టీసీ కార్మికులు ఆందోళన చెందవద్దని క్షణికావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

## - సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్

## - మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు. కేవలం పోలీసులు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. తెలియని వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని.. సోషల్ మీడియాలో అపరిచితులతో సంబంధాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఇలా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉంటే ట్రాఫికింగ్‌ను తగ్గించవచ్చుని చెప్పారు. గతంతో పోలిస్తే ట్రాఫికింగ్ కేసులు కొంతవరకు తగ్గాయని వివరించారు. అయితే, కొత్త పద్ధతులు వెలుగులోకి వస్తున్నందున నిరంతర అవగాహన అవసరమని రాయపాటి శైలజ స్పష్టం చేశారు.

## నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు

# ఉపాధి అవకాశాలు

## - కలెక్టర్ డా. సత్య శారద





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నైపుణ్య అభివృద్ధి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలను సులభంగా పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యువత తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ శాఖల ద్వారా అందిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకొని, యువత ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదల ఉంటే విజయాన్ని సాధించగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి సీనియర్ ప్రొఫెసర్ నవీన్ యువత నైపుణ్య అవకాశాలను ఇలా పెంపొందించుకోవాలనే విధానాన్ని వివరించడం జరిగింది. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నుండి గణేష్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రతినిధి మురళి మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్ నుంచి విలువైన ఉత్పత్తి మెటీరియల్ ఎలా తయారు చేయాలి అనే దానిమీద యువతకు వివరించారు. ఈ సదస్సులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 8 న జరగబోయే జాబ్ మేళాలో వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ, జి. సంధ్యారాణి, ఏపీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడివో పుష్పలత, సంక్షేమ శాఖల అధికారులు నిరుద్యోగ ఉద్యోగ యువతీ యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన దాస్యం వినయ్ భాస్కర్

### - శంకర్ గౌడ్ మరణం కాంగ్రెస్ ప్రభుత్వ హత్య

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్య నేపథ్యంలో... ఆర్టీసీ కార్మికులకు సంఘీ భావంగా దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నక్కలగుట్ట జంక్షన్ నుంచి ఆదాలత్లోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ మరణం కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని అన్నారు. ఇప్పటికే పలువురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య యత్నాలు చేశారని, వారి ఆరోగ్యానికి, కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది అధికారంలోకి వచ్చేందుకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం హామీ అమలును విస్మరించింది ఆర్టీసీ కార్మికులు 41 రోజుల ముందే సమ్మె నోటీసులు ఇచ్చిన ఈ ప్రభుత్వం కనీసం స్పందించలేదు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కెసిఆర్ 90% పూర్తి చేశారు. ఆర్టీసీ కార్మికులకు పి ఆర్సి ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుంది ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.








# గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమీ

### - కిల్లర్ పార్టీ నేతలు కొత్త ఎత్తుగడలు
### - వారి వ్యూహాలకు తగ్గట్లుగా ఉండాల్సిందే
### - ఎంతటి దారుణాలకైనా తెగించేస్తున్నారు
### - క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో పార్టీ అధినేత చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్)**





వైసిపి రాజకీయ కుట్రలతో అప్రమత్తంగా ఉండాలని టిడిపి శ్రేణులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. కిల్లర్ పార్టీతో టీడీపీ నేతలు అందరూ జాగ్రత్తగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. కిల్లర్ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో కిల్లర్ పార్టీ దారుణాలకు తెగబడుతోందని.. వారి ఆగడాలు చెల్లనివ్వమని హెచ్చరించారు. జగన్ అండ్ కో రోడ్ల మీదకు వస్తారని, రెచ్చగొడతారని, రప్పా రప్పా అంటారని, ప్రజలను ఇబ్బందులు పెడతారని, చర్యలు తీసుకుంటే రాజకీయ కక్ష అంటారని ఎద్దేవా చేశారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. శిక్షణా తరగతులకు వచ్చిన క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో కాఫీ కబుర్లు కార్యక్రమం నిర్వహించి.. వారికి పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రభుత్వ పథకాల వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మార్గనిర్దేశర చేశారు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతామని... కేడర్ దాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సమకాలీన రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశర చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా వైసీపీ చేస్తున్న అరాచకాలను వివరించారు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి వచ్చిందనే విషయాన్ని నిరంతరం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు బరితెగింపు వంటి అంశాలను ప్రస్తావించారు. తన జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను తప్ప... నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదని.. ఇది తనకు కొత్తగా ఉందని తెలిపారు. వైసీపీ సోషల్ సైకోలతో తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. వైసీపీ లాంటి పార్టీని తన జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఎద్దేవా చేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని గొడ్డలి పార్టీ ఎమ్మెల్సీ హత్య చేశారని.. కోర్టులో సాక్ష్యం చెప్పినవారిని కూడా బెదిరించారని ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ చేసే అరాచకాలను అనునిత్యం ప్రజలకు కేడర్ వివరిస్తూనే ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. అవకాశాలను ఉపయోగించుకుని కార్యకర్తలు నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మంచి చేస్తే ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని వ్యాఖ్యానించారు. సుదీర్ఘ కాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. 2019లో వైసీపీ గెలిచాక ఏపీలో అభివృద్ధి జరగలేదని ప్రస్తావించారు. తనను అరెస్టు చేసినా, పార్టీని ఇబ్బంది పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాలను దాటి సామాన్య ప్రజలను కూడా జగన్ హయాంలో ఇబ్బందులకు గురి చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తు చేయాలని అన్నారు. మనం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడంతోపాటు.. కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం పడే కష్టలను ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీలో కార్యకర్తలే అధినేతలని.. పార్టీ కూడా కార్యకర్తలను అలాగే గౌరవిస్తోందని స్పష్టం చేశారు. అన్యాయం జరిగిందని జగన్ రెడ్డి పరామర్శకు వెళ్తారని... కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపేస్తారని... కానీ తన కారు కింద పడిపోయిన కార్యకర్తను మాత్రం ఎందుకు పరామర్శించరని ప్రశ్నించారు. కడపలో సొంత పార్టీ కార్యకర్తనే హత్య చేశారని ఆరోపించారు. కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ప్రభుత్వ భూములను దోపిడీ చేశారని ఆగ్రహించారు. పంపకాల్లో విభేదాలు రావడంతో దస్తగిరి అనే వైసీపీ కార్యకర్తను చంపేశారని సీఎం చంద్రబాబు ఆరోపించారు. వాళ్ల అనుచరులను వాళ్లే చంపుకుని నేరం తమపై నెట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలయ్యేదాకా మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యను వాడుకున్నారని... అధికారంలోకి వచ్చాక న్యాయం చేయాలని జగన్ చెల్లెలు వైఎస్ సునీతారెడ్డి అడిగితే సైలెంట్‌గా ఉండమని ఆమెను కూడా బెదిరించారని ఆగ్రహించారు. ఆస్తి విషయంలో తల్లి, చెల్లిపై ఎవరైనా కోర్టుకు వెళ్తారా..? అని మండిపడ్డారు.

# విద్యుత్ శాఖను విధ్వంసం చేసిన వైసిపి

### - తొమ్మదిసార్లు ఛార్జీలు పెంచి భారం మోపారు
### - 18మందికి మంత్రి కారుణ్య నియామకాలు అందచేత

**తిరుపతి,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

లాభాల్లోని విద్యుత్ శాఖను వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసం చేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు.. తొమ్మిదిసార్లు విద్యుత్ చార్జీలను పెంచి.. ప్రజలతో కట్టించిన వైసీపీకి విద్యుత్ కొనుగోళ్లపై మాట్లాడే నైతిక హక్కు లేదని రవికుమార్ విమర్శించారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో 18 మందికి కారుణ్య నియామక పత్రాలను సీఎండీ శివశంకర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటివరకు విద్యుత్ శాఖలో 500కుపైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పా రు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. పరిశ్రమల రాకతో విద్యుత్ డిమాండు కూడా గణనీయంగా పెరిగిందన్నారు. డిమాండుకు తగినట్టుగా విద్యుత్ శాఖ కూడా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తి నమోదు చేస్తోందని వివరించారు. డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్ ఖాన్, కె.రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఎన్.శోభా వాలెంటీనా, కె.ఆదిశేషయ్య, ఎస్.రమణ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్దన్ నాయుడు, జాయింట్ సెక్రటరీ ఎం.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# తక్షణం ఆస్తిపన్ను చెల్లించండి

### - ఐదుశాతం రాయితీకి మరో నాలుగు రోజుల గడువు

**నల్లగొండ,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లింపుపై ప్రభుత్వం అందిస్తున్న 5 శాతం రాయితీ పొందేందుకు కేవలం 6 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర కోరారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగర ప్రజలు తమ ప్రాపర్టీ పన్ను బకాయిలను పూర్తిగా చెల్లించి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నును తక్షణమే చెల్లించి, రాయితీ ప్రయోజనాన్ని పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పన్నులు సమయానికి చెల్లించడం ద్వారా నగర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, వీధి దీపాల నిర్వహణ, వర్షపు నీటి కాల్వల శుద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి ప్రాథమిక సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి పన్నుల వసూలు కీలకమని తెలిపారు. పౌరులందరూ ప్రాపర్టీ ట్యాక్స్‌తో పాటు వాటర్ ట్యాక్స్ అలాగే ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించాల్సిందిగా కోరారు. ప్రజల సహకారం లేకుండా నగర అభివృద్ధి సాధ్యం కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు వచ్చి పన్నులు చెల్లించడం ద్వారా నల్లగొండను మరింత పరిశుభ్రమైన,భాగస్వాములు కావాలని కోరారు.

# పరామర్శ కార్యక్రమలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**కుక్కునూరు ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

కుక్కునూరు మండలంలో పలు పరామర్శ కార్యక్రమాలలో పాల్గొన్న పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గారు..ముందుగా కివ్వక సర్పంచ్ మడివి రాజులకు ప్రమాదం జరిగి పక్కటెముకలు, కాలు విరగడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా భద్రాచలం డాక్టర్ దేవరాజు తో ఫోన్‌లో మాట్లాడి గాయాల వివరాలు తెలుసుకొని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే సర్పంచ్ కి ఆర్థిక సహాయం కూడా అందజేశారు..అనంతరం కొండపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు హనుమల్లా సత్యనారాయణ కి బైపాస్ శస్త్రచికిత్స జరగడంతో, ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటూ కొంతకాలం విశ్రాంతి తీసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తాండ్ర రాజేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...








# పుస్తకాల కొనుగోలు ఒత్తిడిపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆగ్రహం రాష్ట్రాలకు నోటీసులు, తల్లిదండ్రులకు ఉపశమనం..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రైవేటు పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయన్న ఆరోపణలపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (చీ౧=జ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విరుద్ధంగా ప్రైవేటు పబ్లిషర్ల పుస్తకాలను కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కమిషన్ సుమోటోగా కేసును స్వీకరించింది. 202627 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అనేక ప్రైవేటు పాఠశాలలు తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ, తమకు అనుబంధంగా ఉన్న పబ్లికేషన్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా స్కూల్ ఆవరణలోనే లేదా ప్రత్యేకంగా సూచించిన దుకాణాల్లోనే పుస్తకాలు కొనాలని నిబంధనలు విధించడం వల్ల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని కమిషన్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో, కమిషన్ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ప్రైవేటు పాఠశాలలు తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు, తల్లిదండ్రులపై పడుతున్న అదనపు ఖర్చులపై పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖలను ఆదేశించింది. అలాగే, కమిషన్లు వచ్చే పబ్లికేషన్లనే కొనాలని బలవంతం చేస్తున్నారా అనే అంశంపై స్పష్టమైన వివరణ కోరింది. జాతీయ స్కూల్ బ్యాగ్ విధానం ప్రకారం విద్యార్థులపై పుస్తకాల భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం అవసరానికి మించిన పుస్తకాలను విద్యార్థులపై రుద్దకూడదు. కానీ అనేక పాఠశాలలు




ఈ నియమాలను పట్టించుకోవడం లేదని కమిషన్ అభిప్రాయపడింది. ప్రభుత్వం నిర్దేశించిన పాఠ్యపుస్తకాలనే అమలు చేయాలని, స్కూల్ బ్యాగ్ బరువు తగ్గించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇకపై పాఠశాలలు తల్లిదండ్రులను ఒకే చోట లేదా నిర్దిష్ట దుకాణాల్లోనే పుస్తకాలు కొనాలని ఒత్తిడి చేయరాదని కూడా కమిషన్ స్పష్టం చేసింది. ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాల విద్యాశాఖ కార్యదర్శులను కమిషన్ ఆదేశించింది. అవసరమైతే సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకునే అవకాశముందని కూడా సంకేతాలు ఇచ్చింది. విద్యార్థుల హక్కులను పరిరక్షించడం, తల్లిదండ్రులపై అనవసరమైన ఆర్థిక భారం తగ్గించడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కమిషన్ పేర్కొంది. దేశవ్యాప్తంగా ఈ అంశం పెద్ద చర్చకు దారితీసే అవకాశం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

## - తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి ,భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) గ్రీవెన్స్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల నుంచి పలు వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వీకరించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రతి సమస్యకు తగిన పరిష్కారం కోసం వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, గొర్రెల శ్రీధర్, పరిమి రవికుమార్ ,పట్నాల రాంపండు, ముప్పిడి రమేష్, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.




# చేనేత సహకార సంఘాల ఎన్నికల ఓటరు లిస్టులో అంతా మాయాజాలం

## -పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

హన్మకొండ జిల్లా జౌళి శాఖ అధికారులు ఓటరు లిస్టు తయారిలో అలసత్వం చేనేత సహకార సంఘాం అధ్యక్షులుగా పాతవారే కొనసాగేల ఓటరు లిస్టు తయారు విషయంలో చాలా గోప్యతను పాటిస్తున్నారని పరకాల మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బిక్షపతి విమర్శించారు. చేనేత సహకార సంఘాల ఎన్నికల ఓటరు లిస్టులో అంతా మాయాజాలంతో అధికారులు తేదీ 18 నుంచి 25 వరకు చేనేత కార్మికుల ఓటరు లిస్టు చేనేత సహకార సంఘం గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై పెట్టాలి. కానీ ఇప్పటి వరకు పబ్లిక్ లో ప్రదర్శన కోసం పెట్టలేదు. హన్మకొండ జిల్లా జౌళి శాఖ అధికారి విజయలక్ష్మి (ఎడి) కి ఫోన్ చేస్తే స్పందన లేదని బిక్షపతి వాపోయారు. పరకాల ప్రాంత డిఓ బిజ్జా వెంకటేశ్వర్లుకి ఫోన్ చేయగా సమాధానం ఇస్తూ ప్రస్తుత చేనేత సంఘం అధ్యక్షులకే లిస్టు తయారు చేసి పబ్లిక్ లో ప్రదర్శన కోసం పెట్టాలని మాకేమీ సంబంధం లేదు అంటూ అసంపూర్తిగా సమాధానం ఇచ్చారు. చేనేత కార్మికులకు అందించాల్సిన సంక్షేమ పథకాలు నాబార్డ్ ద్వారా త్రిబుఆర్ పథకం ద్వారా లక్షలాది రూపాయలు అధికారులతో కుమ్మక్కై కాజేసిన ప్రస్తుత చైర్మన్లు. కొత్త పాలకవర్గం వేస్తే కాజేసిన రూపాయలు కక్కాల్సి వస్తుంది అని కొత్త వారిని రానీయకుండా ఓటరు లిస్టులో వారికి నచ్చిన వారి పేర్లు వచ్చే విధంగా ఓటరు లిస్టు తయారు చేసినారు కాబట్టి లిస్టును చాలా గోప్యంగా ఉంచుతున్నారు. సంఘంలో సభ్యత్వం కలిగిన 150 మందిలో ₹300/- రూపాయలు వాటధనం కలిగిన వారు ఓటు హక్కుకు అర్హులు దీన్ని ఆసరాగా చేసుకుని తాజ మాజీ చైర్మన్స్ వారికి గిట్టని వాళ్ళవి వాటధనం తక్కువ చేసి ఓటరు లిస్టు తయారు చేస్తున్నారు.



# పేకాట స్థావరం పై దాడి అయిదుగురు అరెస్ట్

**కామరపు కోట ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

జంగారెడ్డిగూడెం ఇన్‌స్పెక్టర్ ఎం.వి. సుభాష్ ఆధ్వర్యం లో, తడికల పూడి మహిళా ఎస్ఐ వల్లి పద్మ కి అందిన సమాచారంపై జిలకరగూడెం గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహిం చారు. ఈ దాడుల్లో 05 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 5,700 నగదు, 2 సెల్ ఫోన్లు, 3 స్మార్ట్‌ఫోన్లు, ఒక హీరో గ్లామర్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పేకాట వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు సుధీర్, అజయ్, నాగూర్, చంద్ర మౌళి పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా ఉత్తమ కార్యదర్శి అవార్డు అందుకున్న రవిచంద్ర

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగోలను గ్రామ కార్యదర్శి తల్లాప్రగడ రవిచంద్ర పంచాయతీ పరిపాలనలో మెరుగైన ప్రతిభ కనబరిచి ఉత్తమ కార్యదర్శిగా ఎంపికయ్యారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్లో శు క్రవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ కార్యదర్శి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రవిచంద్రను పలువురు మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, నాయకులు, మాజీ సర్పంచులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# లిక్కర్ కేసుల్లో ఇడి సోదాలు

## - హైదరాబాద్, తిరుపతిల్లో పలువురి నివాసాల్లో తనిఖీలు

**అమరావతి,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుల నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం సోదాలు చేపట్టారు. రాజ్ కసిరెడ్డి, వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, భారతీ సిమెంట్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి నివాసాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, తిరుపతిలోని వారి నివాసాలతోపాటు కార్యాలయాల్లో ఈ తనిఖీలు ఈడీ అధికారులు చేపట్టారు. రూ. వేల కోట్ల ఈ మద్యం కుంభకోణంలో వీరంతా కీలక పాత్ర పోషించినట్లు ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) ఇప్పటికే నిర్ధారించింది. గతంలో వీరంతా అరెస్టయి.. బెయిల్‌పై బయట ఉన్నారు. ఇప్పటికే వీరిని సిట్ విచారించింది. సిట్ నివేదిక ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. వీరి నుంచి గతంలోనే ఈడీ అధికారులు సైతం స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం విదితమే. ఈ ఆకస్మిక సోదాల్లో అక్రమ ఆస్తులను గుర్తించేందుకు ఈడీ అధికారులు సమాయత్తమయ్యారు. అందుకోసం ఈ ఐదుగురి నివాసాలు, కార్యాలయాల్లో ఈడీ ఏకకాలంలో సోదాలు చేపట్టింది.

# అమరావతిపై అక్కసు వెళ్లగక్కేవారితో ఏం పని

## - జగన్ పార్టీని పట్టించుకోవాల్సిన పనిలేదు
## - మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శలు

**అమరావతి,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

అమ్మ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవుపలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతలకు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది.. చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు లాక్కున్నారని ఆరోపించారు. విశాఖ వాసుల మంచితనాన్ని దౌర్జన్యంగా దోచుకున్నారని అన్నారు. రుషికొండను బోడికొండను చేయటంతో పాటు స్టీల్ ఎ÷–లాంట్‌ను మూసివేయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారాలు, వ్యవహారాలను సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు ఉత్తరాంధ్ర మంచి చెడుల గురించి మాట్లాడటానికి సిగ్గుపడాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ఎ÷–లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయించామని మంత్రి సంధ్యారాణి అన్నారు.

# గ్రామాల అభ్యుదయానికి నిరంతరం కృషి చేయాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

గ్రామ అభ్యుదయమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందుకు పంచాయతీ సిబ్బంది నిరంతరం కృషి చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండల ప్రజాపరిషత్తు సమావేశ మందిరంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. మారుమూల గిరిజన గ్రామాలకు సైతం రోడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించి, పంచాయతీ రాజ్ ఉద్యోగులకు భరోసానిచ్చిన పవన్ కళ్యాణ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు., నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల సమస్యలపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల సమస్యల పరిష్కారం విషయంలో అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు చేపడతామన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా నియోజకవర్గ నోడల్ అధికారి మల్లికార్జునరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాను ప్రతి గ్రామం లో జరుగుతున్న పారిశుధ్యం, నీటి సరఫరా తదితర అంశాలపై ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తున్నానని తెలిపారు. గ్రామాల్లో సమస్యలను తక్షణమే 2047 నెంబర్ కు తెలియజేసీ పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రైతులు ఎదుర్కొనే వివిధ సమస్యలు ధాన్యం కొనుగోలు, పశు వులు తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. ఎక్కడా ఒక రూపాయి అవినీతి లేకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. జాతీయ పంచాయతీ దినోత్సవం సందర్భంగా తాడేపల్లిగూడెం మండలంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఆరుగొలను కార్యదర్శి టీ.రవిచంద్రను, పెదతాడేపల్లి కార్యదర్శి ఎస్ రఘునాథరాజును, మారంపల్లి కార్యదర్శి పి సరస్వతి, కుంచనపల్లి కార్యదర్శి రావిపాటి వీరబ్రహ్మంను, మాధవరం కార్యదర్శి ఫణి కుమార్, నవాబ్ పాలెం కార్యదర్శి జి. శ్రీనివాసరావు, పడాల కార్యదర్శి కాకరపర్తి శ్రీనివాసు, అప్పారావుపేట కార్యదర్శి ఆర్.ఎస్ వి.సుబ్బారావు లను శాలువా, జ్ఞాపికలతో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నోడల్ అధికారి జీవీకే. మల్లికార్జునరావు, జడ్పిటిసి సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, చాపల రమేష్, మద్దాల మణికుమార్, పాలూరి వెంకటేశ్వరరావు, పసల కొండ, రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు,పంచాయితీ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం

## - జిల్లా కలెక్టర్ కె.హరిత..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.జిల్లాలోని సిర్పూర్ (యు) మండలం బాబ్జిగూడ గ్రామాన్ని సందర్శించి ఇటీవల మహాగాం బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని కె. గంగుబాయి అనారోగ్యంతో మరణించినందున విద్యార్థిని తల్లిదండ్రులు జంగుభాయి, సోమ్ రావు లను వారి ఇంటికి వెళ్లి పరామర్శించి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు చర్యలు తీసుకుంటామని, నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తెలిపారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి చెందడం బాధాకరమని, కుటుంబంలోని ముగ్గురు పిల్లలను మంచిగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. గ్రామస్తులు గ్రామంలో త్రాగునీటికి ఇబ్బంది ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే చేతి పంపును మంజూరు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి, జి సి డి ఓ శకుంతల, సంబంధిత అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# వరకట్న నిషేధ చట్టం1961 అమలుపై అవగాహన, సమన్వయం పెంచాలి

## - నూజివీడు, జంగారెడ్డిగూడెం డివిజన్ లలో ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.

## - మండల స్థాయిలో అడ్వైజరీ బోర్డు కమిటీలు ఏర్పాటు చెయ్యాలి.

## - వరకట్న నిషేధ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు ...





**ఏలూరు, ఏప్రియల్ 24(నేషనలిస్ట్ వాయిస్)**

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరం శుక్రవారం వరకట్న నిషేధ చట్టం1961 అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వరకట్న నిషేధ చట్టం1961ను సమర్థవంతంగా అమలు చేయడం, మహిళలుపై వరకట్న వేధింపులను నివారించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడమే లక్ష్యంగా జిల్లా అడ్వైజరీ బోర్డు కమిటీ పనిచేయ్యాలన్నారు. ఈ చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. చట్టం ఉద్దేశ్యం, శిక్షలు, బాధితులకు లభించే రక్షణ, సహాయక వ్యవస్థలుపై గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వరకట్న వేధింపులకు గురైన మహిళలు లేదా వారి కుటుంబ సభ్యులు వెంటనే 'ఉమెన్ హెల్ప్‌లైన్ 181'కు సమాచారం అందించ వచ్చనని, అదేవిధంగా మహిళలు శారీరక, మానసిక, సామాజిక వేధింపులకు గురైన సందర్భాల్లో 'సఖి వన్ స్టాప్ సెంటర్' ద్వారా ఉచితంగా అందించే న్యాయ, వైద్య, కౌన్సెలింగు, పోలీసు సహాయ సేవలను వినియోగించుకోవచ్చునన్నారు. గృహ హింస చట్టం క్రింద ఈ ఏడాది ఇప్పటి వరకు 98 కేసులు నమోదు కాగా 46 కేసులకు రాజీ చేయడం జరిగింది. మరో 10 కేసులు కౌన్సిలింగు దశలో వున్నాయని పిడి స్త్రీసంక్షేమ అధికారి జిల్లా కలెక్టరుకు వివరించారు. ఏలూరులో వున్న 2 ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలతో పాటు జంగారెడ్డిగూడెం, నూజివీడు డివిజన్లో కూడా ఫ్యామిలీ కౌన్సిలింగు కేంద్రాలను ఏర్పాటు చేయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం అమలులో శాఖలు పోలీసు, రెవెన్యూ, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన మార్గనిర్దేశం అందించడంతో పాటు వరకట్నానికి వ్యతిరేకంగా సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి చట్టంలోని నిబంధనలు, బాధ్యతలను స్పష్టంగా తెలియజేయాలని, వరకట్నం ఇవ్వడం తీసుకోవడం నేరమని ప్రజలకు విస్తృతంగా తెలియజేసె విధంగా ప్రచారం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్డీవో ఐ.కిషోరు, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ అధికారి పి.శారద, డిఎస్ పి యు రవిచంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.యు.శోభ, జిల్లా సోషల్ వెల్ఫేరు డిడి వై.విశ్వమోహన రెడ్డి. డిప్యూటీ కమిషనరు ఆఫ్ లేబరు శ్రీనివాసు, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి డా.సి.హెచ్. సూర్యచక్రవేణి, ఇతర అధికారులు, మానవత సభ్యులు నేతల అజయ్ బాబు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ కె.హరిత..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏప్రిల్ 24(నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జనగణన 2027 లో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి 32 అంశాలపై సమాచారాన్ని స్పష్టంగా సేకరించాలని, ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. శిక్షకులు అందించే ప్రతి అంశాన్ని నోట్ చేసుకోవాలని, ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లు ఇండ్ల గణన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తారని తెలిపారు. 1 వేయి 689 ఇండ్ల జాబితా బ్లాక్ లను గుర్తించడం జరిగిందని, ఇన్నోరేటర్లు ఎలాంటి పొరపాట్లు లేకుండా ఇండ్ల గణన ప్రక్రియను చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీర్మా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీంను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

## - హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులు నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ అధ్యక్షతన నేషనల్ అప్రెంటిస్ట్ ట్రైనింగ్ స్కీం పై జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ తో సమావేశాన్ని నిర్వహించారుఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీమ్ కు దరఖాస్తు చేసుకొని శిక్షణ తీసుకోవడం ద్వారా నైపుణ్యాలు పెంపొందించు కొని తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని పేర్కొన్నారు. అప్రెంటిస్షిప్ సమయంలో విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం రూ. 4వేల ను అందిస్తుందన్నారు. జిల్లాలోని అన్ని డిగ్రీ, పాలిటెక్నిక్ విద్యాసంస్థలు నేషనల్ అప్రెంటిస్షిప్ ట్రైనింగ్ స్కీం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యార్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. డిగ్రీ పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ స్కీంకు అర్హులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ అప్రెంటిషిప్ ట్రైనింగ్ స్కీం చెన్నై డైరెక్టర్ విజయ్ శేఖర్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు, జిల్లా రవాణాశాఖ అధికారి వేణుగోపాల్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్, ఐటిఐ ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునర్నిర్మాణం

## - రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించాం - మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి

**నెల్లూరు,ఏప్రిల్24 (నేషనలిస్ట్ వాయిస్)**

రాష్ట్రంలో 706 పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి రూ.800 కోట్లకు పైగా నిధులు కేటాయించామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం కృష్ణపట్నంలోని శ్రీ సిద్ధేశ్వర స్వామి ప్రాచీన దేవాలయ పునరుద్ధరణకు మంత్రి శంకుస్థాపన చేశారు. నిపుణుల బృందంతో కలసి ఆలయాన్ని మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాబోయే రెండేళ్లలో రూ.750 కోట్లు కేటాయించి భజన మందిరాల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో ఉన్న 43 ఆలయాలకు కూటమి ప్రభుత్వం రూ.52 కోట్లు వెచ్చించిందని మంత్రి వెల్లడించారు. ఆలయాల పునర్నిర్మాణం అపూర్వమైన ఘట్టమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం హిందూ జనోద్ధరణకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆలయాల విశిష్ఠతను కాపాడటంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో దీపారాధనకు కూడా ఆలయాలు నోచుకోక పోవడం బాధాకరమన్నారు. 10, 11 శతాబ్దాల కిందట గండగోపాలపురంగా పిలువబడ్డ ఈ ప్రాంతంలో సిద్ధేశ్వర ఆలయాన్ని నిర్మించారని తెలిపారు. ఆలయాల పునర్నిర్మాణం త్వరతిగతిన జరగాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆలయాల పునర్నిర్మాణం కోసం శ్రమిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ అధికారులను కూటమి ప్రభుత్వం అభినందిస్తోందని మంత్రి తెలిపారు. బ్యాంకుల్లో ఉన్న ఆలయాల ఫిక్సిడ్ డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లో ఖర్చు చేయవద్దని.. ఫిక్సిడ్ డిపాజిట్ల నుంచి వచ్చే ఆదాయాలను మాత్రమే వినియోగించవచ్చని ఆనం సూచించారు. ఆలయ కమిటీలు, బోర్డు మెంబర్ల నియామకంలో గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని మండిపడ్డారు. చట్టాలను గౌరవించే నాయకుడు సీఎం చంద్రబాబు అని ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. శతాబ్దాల కాలంనాటి సిద్ధేశ్వర ఆలయం పునర్నిర్మాణం జరగడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆలయాన్ని కూల్చకుండా పునర్నిర్మాణం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఆలయాన్ని ప్రాచీన పద్ధతుల్లోనే పునర్నిర్మాణం చేస్తున్నారని వివరించారు. ఆలయానికి కావల్సిన నిధులు సిద్ధంగా ఉన్నాయని... దాతలు కూడా సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.





# కడియపు చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను వేగవంతం చేయాలిలి

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్)**

తాడేపల్లిగూడెం మండలంలోని కుంచనపల్లి గ్రామ పరిధిలోని కడియపు చెరువు వద్ద నిర్మాణంలో ఉన్న భారీ మంచినీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. తాడేపల్లిగూడెం పర్యటనలో భాగంగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అమృత్ నిధుల కింద సుమారు రూ.73 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఈ ట్యాంక్ సామర్థ్యం 980 మిలియన్ లీటర్లు కాగా, 54 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ట్యాంక్ నిర్మాణం పూర్తిగా దృఢంగా చేపట్టాలని, నిర్మాణ పనులకు సంబంధించి నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక ఉపయోగాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాణం దృఢంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పనులు సుమారు 42 శాతం పూర్తయ్యాయని, ఈ జూన్ నెలాఖరు నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పూర్తయిన అనంతరం తాడేపల్లిగూడెం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో నీటి కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అధికారి విజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.


# వరంగల్ టెక్స్టైల్ పార్క్ కు కేంద్రం భరోసా

## - వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పట్టుదల ఫలితం..

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 24 (నేషనలిస్ట్ వాయిస్ న్యూస్)**

వరంగల్ అభివృద్ధి పట్ల అంకిత భావంతో ముందుకు సాగుతున్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి తన సంకల్పబలం చాటారు. వరంగల్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ త్వరితగతిన ప్రారంభం అయ్యేలా కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని లోక్‌సభలో రూల్ 377 కింద ప్రస్తావించారు. ప్రధానంగా పార్క్ త్వరితగతిన ప్రారంభం కావడానికి అవసరమైన ఆర్థిక, మౌలిక వసతుల మద్దతు పెంచాలని కేంద్రాన్ని ఎంపీ కోరారు. ప్రధాని మిత్ర పథకం కింద ఈ ప్రాజెక్ట్‌ను ప్రాధాన్యంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య వినతిపై స్పందించిన కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్, ఇప్పటికే రూ.30 కోట్ల తొలి విడత నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. తదుపరి విడత నిధులు అర్హతల ప్రకారం విడుదల చేస్తామని వెల్లడించారు. పరిశ్రమలను ఆకర్షించేందుకు రూ.300 కోట్ల వరకు ఆకర్షణాత్మక ప్రోత్సాహకాలు అందుబాటు లో ఉన్నాయని మంత్రి వివరించారు. పీఎల్ఐ, సమర్థ్ వంటి పథకాల ద్వారా కూడా యూనిట్లు లబ్ధి పొందగలవని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ ప్రాజెక్ట్‌ను ముందుకు



गिरिराज सिंह
GIRIRAJ SINGH

वस्त्र मंत्री
भारत सरकार
MINISTER OF TEXTILES
GOVERNMENT OF INDIA

D.O. No. 01/6/2026-Infrastructure
Dated: 18 April, 2026

Respected Dr. Kadiyam Kavya Ji,
Namaskar,

Please refer to the matter raised by you under Rule 377 regarding enhanced financial and infrastructure support for full operationalisation of Kakatiya Mega Textile Park in Warangal, Telangana (PM MITRA Park, Telangana here after)

2. I have had the matter examined and would like to inform that the Government of India accords high priority to the development of integrated textile infrastructure and promotion of investment across the textile value chain, including in the State of Telangana. The PM MITRA Park, Telangana at Warangal is being developed by the Government of Telangana with active support from the Government of India under the PM MITRA Scheme.

3. Under the scheme, first instalment of Rs. 30 crore has been released to the project as Development Capital Support (DCS). Another tranche of installment will be released to the State Govt. once eligibility criteria for release of 2nd installment are fulfilled. The scheme also envisages a Competitive Incentive Support (CIS) of upto Rs. 300 crore per park as an incentive to manufacturing units to set up early in the park. The incentive is subject to fulfillment of conditions as outlined in detailed scheme guidelines.

4. In addition, this Ministry is also implementing several schemes to promote investment, infrastructure development and skill enhancement in the textile sector. These include the Production Linked Incentive (PLI) Scheme for Man-Made Fibre (MMF) apparel, fabrics and technical textiles and the SAMARTH Scheme for capacity building and skilling of workers. Eligible units may avail benefits under these schemes subject to fulfillment of the prescribed guidelines.

5. The Government remains committed to supporting the growth of the textile sector in Telangana and continue to work in close coordination with the State Government to facilitate infrastructure development, attract investment and generate employment in the PM MITRA Park, Telangana. Any proposals for additional support received from the State Government may be examined in accordance with extant policy and scheme guidelines.

With regards,

Yours sincerely,
(GIRIRAJ SINGH)

Dr. Kadiyam Kavya,
Member of Parliament (Lok Sabha)
403, Narmada Apartments, Dr B.D.Marg, New Delhi-110001.

Office : 'A'-Wing, Ground Floor, Udyog Bhawan, New Delhi-110011
Tel. : 23060582, 23061385, 23063121, Fax : 23063182
E-mail : minister.textiles@gov.in

తీసుకెళ్తామని కేంద్రం స్పష్టం చేసింది. అవసరమైన మేరకు అదనపు



సహాయం ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపింది.

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య నిరంతర అనుసరణ తో ఈ ప్రాజెక్ట్ వేగం పెరిగింది. ఈ టెక్స్టైల్ పార్క్ ద్వారా వరంగల్ లో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా పెరగనున్నాయి.

# గంజాయి,మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్.వి.వినోద్ కుమార్





**బాపట్ల : ఏప్రిల్ 24 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

గంజాయి వంటి మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్.వాసుదేవ వినోద్ కుమార్ తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మాదక ద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.... .మాదకద్రవ్యాల నియంత్రణలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ఆరో స్థానంలో నిలిచిందని చెప్పారు.ఏడాది కాలంలో జిల్లా వ్యాప్తంగా 2,390 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.గంజాయి వినియోగానికి అనువైన,మెరుగ్గా ఉన్న 32 ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదకద్రావ్యాల నుంచి ప్రజలు బయటకు రావాలంటే అవగాహనతోనే సాధ్యమన్నారు.నషా ముక్త్ భారత్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతు న్నామన్నారు.అందులో భాగంగా మత్తు పదార్థాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.గడిచిన నెల రోజుల్లో వేటపాలెంలో ఐదు కిలోల గంజాయి,బాపట్ల పట్టణంలో 2.7 కిలోల గంజాయి,రైలులో మరో 630 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్న మన్నారు.పోలీసులు నిరంతరం దాడులు చేయాలన్నారు.కేసు నమోదు కాగానే వీఆర్ఓ లు తక్షణమే సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.పోలీసుల నుంచి సమాచారం రాగానే వీఆర్ఓ లు తక్షణమే స్పందించా లన్నారు.వైద్యాధికారులు బృందాలుగా ఏర్పడి ప్రజలను చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించాలన్నారు .క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లా డుతూ.....యువతను ప్రభావితం చేస్తున్న గంజాయి వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా అరికడుతున్నామని చెప్పారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న 29 మందితో ఉన్న ముఠాను ఇటీవల బాపట్ల పట్టణంలో అరెస్టు చేశామన్నారు. ఇలాంటి గ్యాంగ్ ను అరెస్టు చేసి,జైలులో వేయడం రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిం దన్నారు.సమాజంలో అధికంగా యువత గంజాయికి ప్రభావిత మవుతున్నట్లు గుర్తించా మన్నారు. ప్రజలను చైతన్య పర్చుడానికి వైద్య,విద్యా శాఖ అధికారులు బృందాలుగా ఏర్పడా లన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు, డీఎస్పీలు, కమిటీలోని జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐపీఎల్ లోకి పాకిస్థాన్ మూలాలున్న ప్లేయర్

ఐపీఎల్ 2026లో దిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలక మార్పు జరిగింది. ఇంగ్లాండ్ ఓపెనింగ్ బ్యాటర్ బెన్ డకెట్ ఈ టోర్నీకి దూరమయ్యాడు. దీంతో అతడి రిప్లేస్?మెంట్?ను దిల్లీ ఫ్రాంచైజీ తాజాగా అధికారికంగా ప్రకటించింది. డకెట్ స్థానంలో ఇంగ్లిష్ లెగ్- స్పిన్నర్ రెహాన్ అహ్మద్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. కాగా, రెహాన్ రూ. 75 లక్షలకు దిల్లీ క్యాపిటల్స్?తో చేరాడు. గతేడాది దుబాయ్ వేదికగా డిసెంబర్‌లో జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో బెన్ డకెట్‌ను దిల్లీ క్యాపిటల్స్ రూ. 2 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్‌లో డకెట్‌కు ఇది మొదటి అవకాశం. కానీ అతను తన అంతర్జాతీయ కెరీర్, టెస్ట్ ఫామ్‌ను మెరుగుపరుచుకోవడానికి ఐపీఎల్‌లో ఆడకూడదని నిర్ణయించుకున్నాడు. ఈ టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్లు చివరి నిమిషంలో డకెట్ వెల్లడించాడు. దీంతో బీసీసీఐ అతడిపై రెండేళ్ల పాటు ఐపీఎల్ నుంచి నిషేధం విధించింది. 21 ఏళ్ల రెహాన్ అహ్మద్ లెగ్ స్పిన్నర్. అతను ఇంగ్లాండ్ జాతీయ జట్టు తరఫున 5 టెస్టులు, 9 వన్డేలు, 13 టీ20 మ్యాచ్?లు ఆడాడు. అతను ఇప్పటివరకు మొత్తం అంతర్జాతీయ కెరీర్?లో 49 వికెట్లు పడగొట్టాడు. అతడు బౌలింగ్?తోపాటు జట్టుకు అవసరమైనప్పుడు బ్యాటింగ్ కూడా చేయగలడు. అయితే రెహాన్ కెరీర్ పరంగా ఇంగ్లాండ్? జాతీయ జట్టుకు ఆడుతున్నప్పటికీ అతడికి మన దాయాది దేశం పాకిస్థాన్‌తో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. పాకిస్థాన్ మూలాలున్న కుటుంబంలో రెహాన్ జన్మించాడు. అతడి తండ్రి నయీమ్ అహ్మద్ పాకిస్థాన్‌లో జన్మించారు. నయీమ్ కూడా యంగ్ ఏజ్?లో ఒక క్రికెటర్. కానీ, జీవితంలో ఎదుగుదల కోసం అతను 2001లో ఇంగ్లాండ్‌కు వలస వెళ్లారు. అక్కడ టాక్సీ డ్రైవర్‌గా పనిచేశారు. ఇక ఆయన పాకిస్థాన్?కే చెందిన ముస్రత్ హుస్సెన్?ను పెళ్లి చేసుకున్నారు. అయితే ఆమె కూడా పెళ్లి తర్వాత నాటింగమ్?షైర్?కు షిఫ్ట్ అయ్యారు. ఈ దంపతులు అక్కడే స్థిరపడ్డారు. వీళ్లకు 2004లో రెహాన్ ఇంగ్లాండ్‌లోని నాటింగ్‌హామ్‌లో జన్మించాడు. క్రికెట్?లో తీవ్రమైన పోటీ ఉండే ఇంగ్లాండ్?లో రెహాన్ 18ఏళ్లకే అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతడు 2022లో తొలి మ్యాచ్ ఆడాడు. అలాగే ఇంగ్లాండ్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కులలో రెహాన్ ఒకడు. ఇక్కడ ఆసక్తికర విషయం ఏంటంటే 2022లో అతడు పాకిస్థాన్?పైనే అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్?లోనే అదిరే ప్రదర్శనతో సత్తా చాటాడు. పాకిస్థాన్?తో ఆ మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్?లో సౌద్ షకీల్, ఫహీమ్ అష్రఫ్ వికెట్లు పడగొట్టాడు. ఇక రెండో ఇన్నింగ్స్?లో పాకిస్థాన్ పతనం శాసించాడు. తన స్పిన్?తో పాక్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. ఏకంగా ఐదు వికెట్లతో ఔరా అనిపించాడు. 18ఏళ్ల వయసు, అదీనూ తొలి మ్యాచ్?లోనే డ్రీమ్ డెబ్యూ అనేట్లు ఆడాడు. రెండో ఇన్నింగ్స్?లో బాబార్ అజామ్, సౌద్ షకీల్, రిజ్వాన్, సల్మాన్ అఘా, మహ్మద్ వాసిమ్?లను పెవిలియన్?కు పంపించాడు. అలా తొలి మ్యాచ్?లోనే 7 వికెట్లు పడగొట్టి అప్పట్లో సంచలనం సృష్టించాడు.




# ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చిన సన్ రైజర్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సగం దశను పూర్తి చేసుకుంది. రెండో దశ మ్యాచ్‌లు ఆరంభం కానున్నాయి. దాంతో లీగ్ మరింత రసవత్తరంగా మారనుంది. వారం వారం గడిచే కొద్ది ప్లే ఆఫ్స్ సమీకరణాలు ఆసక్తికరంగా మారడం ఖాయం. ప్రస్తుతానికి ప్లే ఆఫ్స్ రేసు అయితే ఆసక్తికరంగా మారింది. పంజాబ్ కింగ్స్ ఆడిన 6 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. ఒక రద్దుతో 11 పాయింట్లతో లీగ్ టేబుల్లో టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక రాజస్థాన్ రాయల్స్ 7 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. రెండు ఓటములతో 10 పాయింట్లతో రెండో స్థానంలో.. ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. రెండు ఓటములతో 8 పాయింట్లతో మూడో స్థానంలో.. సన్ రైజర్స్ హైదరాబాద్ 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 ఓటములతో 8 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాయి. అయితే ఈ నాలుగు జట్లే ప్లే ఆఫ్స్‌కు చేరతాయనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతానికి 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. అయితే కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లు ప్లే ఆఫ్స్ చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కనీసం 6 గెలవాలి. ప్రస్తుతానికి ఈ మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరడం చాలా కష్టం. ఇక పంజాబ్ కింగ్స్ మిగిలి ఉన్న 8 మ్యాచ్‌ల్లో 3 మ్యాచ్‌ల్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ప్లే ఆఫ్స్ ఊరిస్తోంది. ఆరంభంలో ఓటములతో సీజన్‌ను ఆరంభించినా.. హ్యాట్రిక్ విజయాలతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతానికి 7 మ్యాచ్‌ల్లో 4 విజయాలు.. 3 పరాజయాలతో 8 పాయింట్లతో లీగ్ టేబుల్లో 4వ స్థానంలో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌లతో ప్లే ఆఫ్స్‌కు గట్టి పోటీ ఉంది. పంజాబ్ కింగ్స్, రాజస్తాన్ రాయల్స్, ఆర్సీబీ జట్లు టాప్3లో వెళ్లినా.. నాలుగో స్థానం కోసం సన్ రైజర్స్, చెన్నై, గుజరాత్, ఢిల్లీ జట్ల మధ్య గట్టి పోటీ అయితే ఉంది. ఇతర జట్లపై ఆధారపడకుండా నేరుగా ప్లే ఆఫ్స్ చేరాలంటే సన్ రైజర్స్ హైదరాబాద్ కనీసం 16 పాయింట్లు సాధించాల్సి ఉంటుంది. అంటే మరో 8 పాయింట్లు కావాలి. అంటే నాలుగు విజయాలు. మిగిలి ఉన్న 7 మ్యాచ్‌ల్లో కనీసం 4 మ్యాచ్‌ల్లో నెగ్గితేనే ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. 5 లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల్లో గెలిస్తే టాప్ 2లో నిలుస్తుంది. అలా కాకుండా 7 మ్యాచ్‌ల్లో మూడింటిలో నెగ్గితే మాత్రం అప్పుడు ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. 14 పాయింట్లతో ప్లే ఆఫ్స్ చేరాలంటే టాప్ 2లో నిలిచిన జట్లు డామినేషన్ చూపించాలి. అదే సమయంలో సన్ రైజర్స్ హైదరాబాద్ నెట్ రన్ రేట్ కూడా బాగుండాలి. కానీ, ఇది చాలా కష్టం. సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ చేరాలంటే 4 మ్యాచ్‌ల్లో తప్పక గెలవాలి. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్‌ల్లో రాజస్థాన్ రాయల్స్ (ఏప్రిల్ 26న), ముంబై ఇండియన్స్ (ఏప్రిల్ 29న), కేకేఆర్ (మే 3న), పంజాబ్ కింగ్స్ (మే 6న), గుజరాత్ టైటాన్స్ (మే 12న), చెన్నై సూపర్ కింగ్స్ (మే 18న), ఆర్సీబీ (మే 22న) ఆడనుంది. కేకేఆర్, పంజాబ్ కింగ్స్, ఆర్సీబీలతో జరిగే మ్యాచ్‌లను ఉప్పల్ వేదికగా ఆడనుంది.

# అభిమానులతో సచిన్ బర్త్? డే సెలబ్రేషన్స్

భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్ శుక్రవారం (ఏప్రిల్ 24) 53వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో ముంబయిలోని ఆయన నివాసం వద్దకు పెద్ద ఎత్తున అభిమానులు చేరుకున్నారు. సచిన్?కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో సచిన్ సచిన్ కేక్ కట్ చేశాడు. ఈ వేడుకలో ఆయన సతీమణి అంజలి కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సచిన్ వీరాభిమాని సుదీర్ కూడా హాజరయ్యారు. మరోవైపు, సోషల్ మీడియాలో సచిన్?కు బర్త్? విషెస్ వెల్లువెత్తాయి. ప్రముఖులు, సెలబ్రిటీలు, ప్రస్తుత, మాజీ క్రికెటర్లు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సచిన్ కుమారుడు అర్జున్ తెందుల్కర్ తన తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. అయితే ప్రస్తుతం అర్జున్ ఐపీఎల్ ఆడుతున్నాడు. అతడు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ జట్టుతో ఉన్నాడు. దీంతో తండ్రిని స్వయంగా కలువలేకపోయాడు. అందుకే ఆన్‌లైన్‌లోనే తండ్రికి శుభాకాంక్షలు చెప్పాడు. ఈ వీడియోను లఖ్?నవూ సూపర్ జెయింట్స్ తమ ఎక్స్ అకౌంట్?లో షేర్ చేసింది.



# తల్లి మరణించిన బాధలోనూ మ్యాచ్ ఆడిన ముకేశ్ చౌదరి




ముంబయి ఇండియన్స్?పై చెన్నై సూపర్ కింగ్స్ భారీ విజయం సాధించింది. వాంఖడే వేదికగా జరిగిన ఈ మ్యాచ్?లో 103 పరుగుల తేడాతో సీఎస్కే నెగ్గింది. అయితే ఈ మ్యాచ్?లో సెంచరీ బాదిన సంజు శాంసన్?తోపాటు బౌలర్ ముకేశ్ చౌదరి డెడికేషన్? పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి. తన తల్లి మరణించిన రెండు రోజులకే బరిలోకి దిగడంపై ముకేశ్?ను విశ్లేషకులు మెచ్చుకుంటున్నారు. దీంతో మ్యాచ్?లో ముకేశ్ స్పెషల్ అట్రాక్షన్?గా మారాడు. ఈ మంగళవారం ముకేశ్ చౌదరి తల్లి దీర్ఘకాలిక అనారోగ్యంతో కన్నుమూశారు. ఆ సమయంలో అతడు హైదరాబాద్?లో సన్?రైజర్స్?తో మ్యాచ్? ఆడుతున్నాడు. ఈ వార్త అందగానే ముకేశ్ మ్యాచ్ అనంతరం హుటాహుటిన తన సొంత గ్రామం రాజస్థాన్‌లోని భిల్వారాకు వెళ్లాడు. అక్కడ బుధవారం తల్లి అంత్యక్రియల కార్యక్రమాలు పూర్తి చేసుకొని అదే రోజు ముంబయితో మ్యాచ్?కు ముందు చెన్నై జట్టుతో కలిశాడు. తల్లి మరణించిన బాధలోనూ జట్టు అవసరాల కోసం వెంటనే బరిలోకి దిగడం అందర్నీ కలచివేసింది. ముకేశ్?కు ముంబయితో మ్యాచ్?లో తుదిజట్టులో చోటు దక్కింది. ఇక దుఃఖంలో ఉన్న ముకేశ్ చౌదరి ఆ ప్రభావాన్ని తన ఆటపై పడనివ్వలేదు. తొలుత బ్యాటింగ్?లో 7 పరుగులు చేశాడు. అనంతరం బౌలింగ్?లో సత్తా చాటాడు. తన తొలి ఓవర్ ఐదో బంతికే ప్రమాదకరమైన క్వింటన్ డికాక్ వికెట్ పడగొట్టాడు. ఈ వికెట్? తీసినప్పుడు ముకేశ్ ఎలాంటి సంబరాలు చేసుకోలేదు. ఆ సమయంలో అతడు కాస్త ఎమోషనల్ అయ్యాడు. నిశ్శబ్దంగా మైదానంలోనే నిలబడ్డాడు. ఆకాశం వైపునకు వేలు చూపిస్తూ 'అమ్మా, ఇది నీ కోసమే' అన్నట్లుగా ఈ వికెట్?ను తన తల్లికి అంకితం ఇచ్చాడు. మ్యాచ్? అనంతరం చెన్నై కెప్టెన్ రుతురాజ్ వ్యాఖ్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ విజయం ముకేశ్?కు అంకితం ఇస్తున్నట్లు చెప్పాడు. అటు సీఎస్కే ప్లేయర్లు కూడా ముకేశ్ తల్లికి నివాళిగా ఈ మ్యాచ్?లో నల్ల ఆర్మ్ బ్యాండ్?లు ధరించి బరిలోకి దిగారు.



# ముంబై ఇండియన్స్ ఓటమికి 3 ప్రధాన కారణాలు..

ఐపీఎల్ 2026లో లీగ్ స్టేజీ 33వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 103 పరుగుల భారీ తేడాతో ముంబై ఇండియన్స్ ను ఓడించింది. ముంబైలోని వాంఖెడేలో జరిగిన మ్యాచులో మొదట బ్యాటింగ్‌కు దిగిన సీఎస్కే 207 పరుగులు చేసింది. ఈ వేదికలో ఈ టార్గెట్ ఛేదించడం అంత కష్టమేమీ కాకపోయినప్పటికీ, ముంబై ఇండియన్స్ కేవలం 104 పరుగులకే ఆలౌట్ అయింది. ఐపీఎల్ చరిత్రలో పరుగుల పరంగా ముంబైకి ఇది అతిపెద్ద ఓటమి కాగా, మరోవైపు చెన్నైకి అతిపెద్ద విజయం కావడం విశేషం. జస్‌ప్రీత్ బుమ్రా తొలి పవర్ ప్లేలో వికెట్లు తీయలేకపోయాడు. ఆ తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌కు వచ్చినప్పటికీ భారీగా పరుగులు ఇచ్చుకున్నాడు. హార్దిక్ పాండ్యా తన 2 ఓవర్లలో 38 పరుగులు ఇచ్చాడు. గత మ్యాచులలో సైతం హార్దిక్ అన్ని విభాగాల్లో నిరాశపరుస్తున్నాడు. వాంఖడే పిచ్ బ్యాటర్లకు అనుకూలం. దీనిని సంజు శాంసన్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అద్భుత సెంచరీ బాదాడు. సంజూ శాంసన్‌ను అవుట్ చేయడానికి ముంబై బౌలర్ల వద్ద ఎటువంటి వ్యూహం కనిపించలేదు. స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ ప్రభావం చూపలేకపోయాడు. శాంట్నర్ 4 ఓవర్లలో 11 ఎకానమీతో 44 పరుగులు ఇచ్చాడు. ముంబై ఇండియన్స్ ఘోర పరాజయానికి హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ వైఫల్యం కూడా ఒక కారణం. ప్రధాన బౌలర్ల కంటే ముందే తనకు తాను ప్రాధాన్యత ఇచ్చుకోవడం ముంబై కొంపముంచింది. గత మ్యాచ్‌లలో కూడా అతడి బౌలింగ్ వల్ల ఎలాంటి ప్రయోజనం కలగలేదు. తాను ఒక బ్యాటింగ్ ఆల్ రౌండర్ అని, తన ప్రాధాన్యత బ్యాటింగ్ మీద ఉండాలని హార్దిక్ అర్థం చేసుకోలేకపోతున్నాడు. పాండ్యా బౌలింగ్‌లో 38 పరుగులు ఇవ్వగా, బ్యాటింగ్‌లో కేవలం 1 పరుగు మాత్రమే చేశాడు. ముంబై జట్టులో ఇద్దరు ప్రధాన బ్యాటర్లు డకౌట్ కావడం దెబ్బతీసింది. వాంఖడేలో రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం చూపింది. అటువంటి పరిస్థితుల్లో 208 పరుగుల లక్ష్యం ముంబైకి పెద్ద విషయం కాదు. కానీ ముంబై జట్టు 104 పరుగులకే ఆలౌట్ అయింది.




# చెన్నైకి శాపంగా మారిన రుతురాజ్ గైక్వాడ్

చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 103 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసింది. జట్టు మొత్తం సమష్టిగా రాణించినా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మాత్రం కేవలం 14 బంతుల్లో 22 పరుగులు చేసి వెనుదిరిగాడు. అల్లా గజన్‌ఫర్ బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి అవుట్ కావడంతో, ఒక స్టార్ ఓపెనర్‌గా ఆయన బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గైక్వాడ్ వైఫల్యం జట్టు బ్యాటింగ్ ఆరంభాన్ని బలహీనపరుస్తోంది. ప్రస్తుత సీజన్‌లో రుతురాజ్ గైక్వాడ్ గణాంకాలు చూస్తే ఎవరైనా విస్తుపోవాల్సిందే. ఈ ఏడాది ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో ఆయన వరుసగా 6, 28, 7, 15, 7, 19, 22 పరుగులు మాత్రమే చేశారు. అంటే మొత్తం 7 మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 104 పరుగులు మాత్రమే సాధించాడు. ఆయన సగటు కేవలం 14.86గా ఉండటం విశేషం. కనీసం ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన ఓపెనర్లలో అత్యంత తక్కువ సగటు కలిగిన ఆటగాడిగా గైక్వాడ్ అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. ఆయన స్ట్రైక్ రేట్ కూడా 120 లోపే ఉండటం గమనార్హం. ఒకవైపు గైక్వాడ్ ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతుంటే, అదే జట్టులో సంజూ శామ్సన్ పరుగుల విధ్వంసం సృష్టిస్తున్నాడు. శామ్సన్ ఇప్పటివరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 58.60 సగటుతో ఏకంగా 293 పరుగులు చేశాడు. ఇందులో రెండు మెరుపు శతకాలు కూడా ఉండటం విశేషం. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉండటంతో, వచ్చే సీజన్ నాటికి చెన్నై జట్టు నాయకత్వ బాధ్యతలను ఆయనకు అప్పగించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నాడు. 31 ఏళ్ల శామ్సన్ నాయకత్వ లక్షణాలు కూడా గైక్వాడ్ స్థానానికి ఎసరు పెట్టేలా ఉన్నాయి. రుతురాజ్ గైక్వాడ్ గతంలో అద్భుతమైన ప్రదర్శన చేసినప్పటికీ, ప్రస్తుత ఫామ్ ఆయన కెప్టెన్సీని ప్రశ్నార్థకం చేస్తోంది.

# యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్న దీపిక

షారుక్‌ఖాన్, సిద్దార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో రూపొందుతున్న మూవీ 'కింగ్'. ఈ సినిమాలో షారుక్‌కు జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా జరుగుతోన్న షూటింగ్ షెడ్యూల్‌లో ఆమెపై యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. రెండోసారి తల్లి కానున్నట్లు దీపిక ఇటీవల ప్రకటించారు. దీంతో ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను తగ్గిస్తారని అంతా అనుకున్నారు. దానికి భిన్నంగా ఏప్రిల్ 21, 22 తేదీల్లో దీపిక భారీ యాక్షన్ సీన్స్ చేశారట. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ఈ పోరాట సన్నివేశాలు రూపొందించినట్లు సమాచారం. త్వరలోనే 8 మందితో కూడిన్గ ÷ట్ సన్నివేశాన్ని కూడా సిద్దార్థ్ ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇసుకలో ఈ్గ ÷ట్ తీయనున్నారట. షారుక్, దీపిక ఇద్దరూ కలిసి ఈ్గ ÷ట్ చేయనున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మరోవైపు ఈ సినిమా విడుదలను డిసెంబర్ 24కే ఖరారు చేస్తూ టీమ్ తాజాగా కొత్త వీడియోను పంచుకుంది. దీంతో అనుకున్న సమయానికి సినిమా వస్తుందా? రాదా? అనే వార్తలకు చెక్ పడింది. క్రిస్మస్‌కు కింగ్ సందడి షురూ అంటూ అభిమానులు ఆ వీడియోను పంచుకుంటున్నారు.






## మరోమారు వాయిదా దిశగా పెద్ది

జూన్ 4 నుంచి 24కు మారినట్లు వార్తలు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం మల్టీ స్పోర్ట్స్ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందుతోంది. ఇప్పటికే చిత్రీకరణ దాదాపు పూర్తయిందని, ఒక పాట మినహా మిగతా భాగం ముగిసినట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఆ చివరి పాట చిత్రీకరణ కొనసాగుతుండగా, విడుదల తేదీపై కూడా స్పష్టత వస్తోంది. ముందుగా జూన్‌లో సినిమా విడుదల అవుతుందని ప్రకటించిన మేకర్స్, ఖచ్చితమైన తేదీని మాత్రం వెల్లడించలేదు. తాజా సమాచారం ప్రకారం, ఇంకా పూర్తి చేయాల్సిన పనులు ఉండటంతో జూన్ 4న సినిమా విడుదల కష్టమని తెలుస్తోంది. దీంతో జూన్ 25ను విడుదల తేదీగా నిర్ణయించే అవకాశం ఉందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అదే జరిగితే జూన్ 24 రాత్రి నుంచే ప్రీమియర్ ప్రదర్శనలు కూడా ఉండే అవకాశముంది. ఈ విడుదల తేదీపై చిత్రబృందం నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. అభిమానులు మాత్రం ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలతో ఎదురు చూస్తున్నారు. స్పోర్ట్స్ నేపథ్యంలో భావోద్వేగాలను కలిపి రూపొందుతున్న ఈ చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో మరో ప్రత్యేకమైన చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తనదైన శైలిలో కథను తెరకెక్కిస్తున్నందున ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారుతోంది. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన 'పహిల్వాన్ గ్లింప్స్'కు తోడు ఏఆర్ రెహమాన్ అందించిన 'చికిరి చికిరి', 'రేయ్ రేయ్ రా' వంటి పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచాయి. తాజాగా ఈ చిత్రంలో ఉండబోయే హై-వోల్టేజ్ స్పెషల్ సాంగ్ కోసం చిత్ర యూనిట్ గ్లామర్ బ్యూటీ శృతి హాసన్‌న్గి ÷నైల్ చేసినట్టు విశ్వసనీయ సమాచారం.



## దిల్ రాజ్ నిర్మాతగా సల్మాన్ మూవీ పూజా కార్యక్రమాలతో ప్రారంభం

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వైరల్ అవుతోంది. షూటింగ్ ప్రారంభంపై స్పందించిన సల్మాన్ ఖాన్, ఈ భారీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌ను వచ్చే ఏడాది ఈద్ పండుగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. సినిమా విడుదలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ నిరాశ చెందవద్దు. మీ అంచనాలకు తగ్గట్టుగానే ఈ సినిమా ఉంటుంది అని అభిమానులకు హామీ ఇచ్చారు. ప్రతి ఏడాది ఈద్ సందర్భంగా ఆయన సినిమాలు విడుదలై భారీ విజయాలు సాధించడం తెలిసిందే. ఈ సినిమాలో సల్మాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్నారు. తెలుగు చిత్రసీమలో విజయవంతమైన సినిమాలతో గుర్తింపు పొందిన వంశీ పైడిపల్లి ఈ సినిమాతో హిందీ చిత్రసీమలో అడుగుపెడుతున్నారు. సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగ్గట్టుగా యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో కథ సిద్ధం చేసినట్లు సమాచారం. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. ఉన్నత సాంకేతిక ప్రమాణాలతో, ప్రేక్షకులను ఆకట్టుకునే యాక్షన్ సన్నివేశాలతో సినిమా రూపొందనుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. బాలీవుడ్ స్టార్ హీరో, టాలీవుడ్ హిట్ దర్శకుడు కలయికలో వస్తున్న ఈ చిత్రం అభిమానుల్లో భారీ అంచనాలు రేకెత్తిస్తోంది. ఈద్ విడుదల లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ సినిమా, సల్మాన్ ఖాన్ కెరీర్‌లో మరో విజయవంతమైన చిత్రంగా నిలుస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, గత కొన్నాళ్లుగా సల్మాన్ ఖాన్ హిట్స్ అందించలేక నిరాశలో ఉన్నారు.టాలీవుడ్ డైరెక్టర్‌తో చేస్తున్న సినిమాతో అయిన మంచి హిట్ అందుకుంటాడా అనేది చూడాలి.




## లీగల్ వివాదాల్లో దృశ్యం-3 ఆలస్యం కానున్న విడుదల

మలయాళ వెండితెరపై సంచలనం సృష్టించిన 'దృశ్యం' సిరీస్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో మోహన్ లాల్ హీరోగా వచ్చిన ఈ సిరీస్ సంచలనాలు సృష్టించింది. ఇప్పుడు ఈ సిరీస్‌లో మూడవ భాగం 'దృశ్యం 3' కోసం ప్రేక్షకులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చట్టపరమైన చిక్కుల్లో పడటం ఇప్పుడు కేరళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాను నిర్మిస్తున్న ఆశీర్వాద్ సినిమాస్ సంస్థ గతంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్‌తో కుదుర్చుకున్న డిజిటల్ డీల్‌ను రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అమెజాన్ ప్రైమ్ సంస్థ ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ హైకోర్టు, డిజిటల్ సంస్థకు అనుకూలంగా కీలక తీర్పునిచ్చింది. మే 15వ తేదీ వరకు 'దృశ్యం 3' సినిమాకు సంబంధించి ఎలాంటి కొత్త డీల్స్ క్షి లేదా ఇతర డిజిటల్ హక్కులు కుదుర్చుకోకూడదని నిర్మాతలకు స్టే ఆర్డర్ జారీ చేసింది. ఈ అనూహ్య పరిణామంతో చిత్ర యూనిట్ డైలమాలో పడింది. వాస్తవానికి ఈ చిత్రాన్ని మే 21న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు.

## క్రైమ్ థ్రిల్లర్ కథ... పరమ పద సోపానం




అర్జున్ అంబటి, జెనిఫర్ ఇమాన్యుయేల్ జంటగా నటించిన చిత్రం 'పరమపద సోపానం'. స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకుడిగా పరిచయమవుతూ తెరకెక్కించిన ఈ యాక్షన్ రివెంజ్ డ్రామా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ఏ మేరకు ఆకట్టుకుందో విశ్లేషణలోకి వెళ్లి తెలుసుకుందాం. హెల్త్ కమిషనర్ సత్యప్రకాష్ (కోటేశ్వరరావు) దారుణ హత్యతో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడుతుంది. ఈ హైప్రొ÷ల్ కేసును ఛేదించే బాధ్యతను అశ్వద్ధామ (అజయ్ రత్నం) స్వీకరిస్తాడు. అయితే ఈ కేసులో ప్రధాన సాక్షిగా అర్జున్ (అర్జున్ అంబటి) అనే గేమింగ్ డిజైనర్‌ను గుర్తిస్తారు. అయితే, అర్జున్ ఓ మానసిక సమస్యతో బాధపడుతుంటాడు. తనను ఎవరో చంపాలని ప్రయత్నిస్తున్నారనే భయంలో ఉన్న అర్జున్‌కు రక్షణగా క్రైమ్ బ్రాంచ్ సీఐ నేహా (జెనిఫర్ ఇమాన్యుయేల్) బృందాన్ని నియమిస్తారు. మరోవైపు వరుసగా ప్రభుత్వ అధికారులు హత్యకు గురవుతుంటారు. ఈ హత్యల వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? హెల్త్ మినిస్టర్ పురుషోత్తం రెడ్డి (పిల్లా ప్రసాద్) పాత్ర ఏమిటి? అసలు 'పాలకడలి' అనే గ్రామానికి, ఈ కథకు ఉన్న సంబంధం ఏంటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా. దర్శకుడు నాగ శివ తన తొలి ప్రయత్నంలోనే ఒక బలమైన సామాజికాంశాన్ని కమర్షియల్ హంగులతో జోడించి తెరకెక్కించడంలో విజయం సాధించారు. మొదటి భాగం వరుస హత్యలు, సస్పెన్స్ అంశాలతో పాటు మెహబూబ్ బాషా కామెడీతో సరదాగా సాగిపోతుంది. ఇక ఇంటర్వెల్ ట్విస్ట్ సెకండాఫ్ పై ఆసక్తిని పెంచుతుంది. రెండవ సగం కథ వేగం పుంజుకుంటుంది. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ మరియు క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తాయి. కేవలం 1 గంటా 47 నిమిషాల నిడివి ఉండటం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్. అర్జున్ అంబటి కథకు సరిగ్గా సరిపోయాడు. జెనిఫర్ ఇమాన్యుయేల్ పోలీస్ ఆఫీసర్‌గా ఒక పవర్‌ఫుల్ పాత్రలో మెప్పించింది. అజయ్ రత్నం చాలా కాలం తర్వాత ఒక బలమైన పాత్రలో కనిపించగా, విలన్ పాత్రలో పిల్లా ప్రసాద్ తన అనుభవాన్ని ప్రదర్శించారు. మెహబూబ్ బాషా కామెడీ రిలీఫ్ ఇచ్చింది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656